


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 15 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 359 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయను

మాజీ మంత్రి మల్లారెడ్డి



● 2లో

### వాహనదారులకు..

## గుడ్ న్యూస్..

### పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గింపు..

**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)** దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇంధన ధరలు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించింది. లీటర్ పెట్రోల్, డీజిల్ పై రూ.2 తగ్గిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తగ్గిన ధరలు రేపు ( శుక్రవారం ) ఉదయం ఆరు గంటల నుంచి అమలులోకి రానున్నాయి.

మిగతా 2లో..




### టెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం

## గ్రీన్ సిగ్నల్..

### డీఎస్సీ కంటే ముందుగానే పరీక్ష

**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)** డీఎస్సీ-2024 కంటే ముందుగానే టీచర్ అర్హత పరీక్ష ( టెట్ ) నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు విద్యా శాఖ కమిషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 3 లక్షల మంది అభ్యర్థులకు డీఎస్సీ రాసే అవకాశం దక్కనుంది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల 11,062 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ-2024ను ప్రకటించింది.

మిగతా 2లో..



### ఒంటిపూట బడులు

## నేటి నుంచే

### రాష్ట్రవ్యాప్తంగా అమలుకు చర్యలు

### డీఈవోలకు విద్యాశాఖ ఆదేశాలు



### తెలంగాణలో పెరుగుతున్న

## ఉష్ణోగ్రతలు...

### పలు జాగ్రత్తలు సూచించిన ఐఎండీ...





**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)**

మార్చి నెల రాగానే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇక, తెలంగాణ రాష్ట్రంలో గత రెండుమూడు రోజుల నుంచి ఎండలు మండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ ప్రజలకు అలర్ట్ జారీ చేసింది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి వెళ్లాలని, ఎండల్లో బయట తిరిగే వారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఉదయం తొమ్మిది నుంచే భానుడు సెగలు కక్కిస్తున్నాడు. దీంతో పాఠశాలలకు వెళ్లేవారు. ఆఫీసులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొందరేమో ఇంటినుండి బయటకు వెళ్లాలంటేనే ఆలోచిస్తున్నారు. ఈ ఉష్ణోగ్రతలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కావున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వారు కోరుతున్నారు. ఒక్క బుధవారం నాడే హైదరాబాద్‌లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి. ఈ పరిస్థితి

మిగతా 2లో..

## దూకుడు పెంచిన బీజేపీ

### లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ నేడు మల్కాజ్‌గిరిలో రోడ్‌షో!!

**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)** త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపి దూకుడు పెంచింది. ఈసారి మళ్లీ కేంద్రంలో అధికారంలోకి రావాలన్న దృఢ సంకల్పంతో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంపై ప్రధానంగా ఫోకస్ చేస్తుంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోడీ రేపు హైదరాబాద్ కు రానున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రెండవసారి రాష్ట్రానికి రావడం తెలంగాణపై బీజేపీకి ఉన్న ఫోకస్ ను ఇట్టే చెబుతోంది. రేపటి నుండి మూడు రోజులపాటు ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. శుక్రవారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మల్కాజ్ గిరిలో రోడ్ షో నిర్వహించనున్నారు. మీర్జాల గూడా నుంచి మల్కాజ్గిరి వరకు ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించటానికి

మిగతా 2లో..



### సింగరేణిలో 327 పోస్టుల భర్తీకి

## నోటిఫికేషన్..



**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)** సింగరేణిలో 327 పోస్టుల భర్తీకి గురువారం నోటిఫికేషన్ విడుదలైంది. వీటిలో ఈఅండ్ఎం మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎగ్జిక్యూటివ్ క్యాడర్)లో 42, మేనేజ్‌మెంట్ ట్రైనీ (సిస్టమ్స్)లో 07, జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైర్ గ్రేడ్ సీ - 100, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ గ్రేడ్ సీ - 24, ఫిట్టర్ ట్రైనీ కేటగిరీ -1లో 47, సింగరేణిలో ఎలక్ట్రిషియన్ ట్రైనీ కేటగిరీ - 98 పోస్టులు ఉన్నాయి.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 15 నుంచి మే 4వ తేదీ లోపు https://www.scclmines.com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి సంస్థ సూచించింది

### మరో రెండు స్థానాలకు అభ్యర్థులను

## ప్రకటించిన బీఆర్ఎస్..

### మల్కాజ్‌గిరి నుంచి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ అభ్యర్థిగా ఆత్రం సక్కు





● 2లో

### అందుబాటులోకి వచ్చిన

## ఎలక్టోరల్ బాండ్ల డేటా..

### వెబ్‌సైట్‌లో పెట్టిన ఈసీ

**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాలను అధికారిక

మిగతా 2లో..



# నేటి నుంచి టీజీ నంబర్ ప్లేట్లు



**వాహన రిజిస్ట్రేషన్‌లో మార్పు**

**యథావిధిగా ఆర్టీవో కోడ్‌లు**

**రాష్ట్రవ్యాప్తంగా టీజీ 0001 నుంచి నంబర్ సిరీస్ మొదలు**

**ఖైరతాబాద్.. 'టీజీ 09 0001'**

/హనుమకొండ: రాష్ట్రంలో కొత్త వాహనాల నంబర్లు ఇకపై టీజీతో మొదలుకానున్నాయి. ఇప్పటివరకు కొనసాగిన టీఎస్ సిరీస్‌కు రాష్ట్ర రవాణాశాఖ స్వస్తి పలికింది. శుక్రవారం టీజీ నంబర్ ప్లేట్‌ను విడుదల చేయనున్నది. ఈ అంశంపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో లేఖ రాసిన సంగతి తెలిసిందే. దీనిని పరిశీలించిన కేంద్ర ఉపరితల రవాణాశాఖ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుమతి ఇచ్చింది. దాంతో టీజీ నంబర్ పేట్ల జారీకి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో రవాణాశాఖ అధికారులు శుక్రవారం నుంచి టీఎస్ స్థానంలో టీజీ నంబర్ పేట్లను తీసురాబోతున్నారు. కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకే టీజీ వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీవో కార్యాలయాల కోడ్స్ కూడా యథావిధిగా ఉంటాయి. రాష్ట్రవ్యాప్తంగా 0001 నుంచి సిరీస్ మొదలవుతుంది. ఖైరతాబాద్ ఆర్టీవో పరిధిలో 'టీజీ 09 0001' నంబర్ నుంచి సిరీస్ జారీ చేస్తారు. ఈ నంబర్ 9999 పూర్తయిన అనంతరం టీజీ 09%ూా% 0001తో సిరీస్ ప్రారంభమై 09%ూా% 9999తో ముగుస్తుంది. అనంతరం టీజీ 09%దీ%0001తో సిరీస్ మొదలై.. ఇలా జడ్ వరకు సిరీస్ కొనసాగిన అనంతరం టీజీ 09%ూాూా% 0001తో సిరీస్ ప్రారంభం అవుతుంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి టీజీ నంబర్లు విడుదలవుతాయని రవాణాశాఖ అధికారులు తెలిపారు.

టీఎస్ వాహనాలు మార్చుకోనవసరం లేదు: అధికారులు
టీఎస్ వాహనదారులు టీజీ నంబర్ ప్లేట్ తీసుకోవాల్సిన అవసరం లేదని ఆర్టీఏ అధికారులు తెలిపారు. ఒకవేళ టీజీ నంబర్ ప్లేట్ తీసుకోవాలంటే.. ఆ వ్యక్తికి ఉన్న మోటార్ కారును కన్వర్షన్ చేసుకోవాలి. అంటే క్యాబ్‌గా మార్చు కోవాలి. అప్పుడు యెల్లో నంబర్ ప్లేట్ జారీ చేస్తారు. మళ్లీ దానిని వ్యక్తిగత వాహనంగా మార్చుకోవచ్చు. ఆ సమయంలో ఆర్టీవో కార్యాలయం టీజీ నంబర్ ప్లేట్ జారీ చేస్తుంది. రెండో ప్రక్రియలో ఏ వాహనమైనా సరే సంబంధిత ఓనర్ ఆర్టీవో నుంచి ఎన్‌వోసీ తీసుకొని ఇతర రాష్ట్రానికి వెళ్లాలి. అక్కడ మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అప్పుడు వాళ్లు వాళ్ల రాష్ట్రం నంబర్ ఇస్తారు. అనంతరం మళ్లీ ఎన్‌వోసీ తీసుకొని మన రాష్ట్రానికి రావాలి. మళ్లీ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. అప్పుడు కొత్తగా టీజీ నంబర్ ప్లేట్ ఇస్తారు.

ప్రజల ఆకాంక్ష మేరకే మార్చుతున్నాం: మంత్రి పొన్నం ప్రభాకర్
వాహనాల రిజిస్ట్రేషన్‌ను శుక్రవారం నుంచి టీజీతో చేయనున్నట్టు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా ప్రజల ఆకాంక్ష మేరకే టీఎస్ నుంచి టీజీగా మార్చుతున్నామని తెలిపారు. గురువారం హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీజీ అనే పదంలోనే తెలంగాణ ఆత్మగౌరవం ఉన్నదని చెప్పారు.

## మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయను

**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)**
ఇకపై ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయనని.. ఇవే తనకు చివరి ఎన్నికల మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారనున్నారని వస్తున్న వార్తలను ఆయన కొట్టిపడేశారు. అయితే, తన అల్లుడు మర్రి రాజశేఖర రెడ్డి, తనయుడు భద్రారెడ్డితో బెంగళూరు వెళ్లిన అక్కడ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిశారు. ఈ నేపథ్యంలో పార్టీ మారనున్నారని ప్రచారం జరిగింది. అయితే, పార్టీ మారనున్నారనే వార్తలపై ఆయన క్లారిటీ ఇచ్చారు.
బెంగళూరులో డీకే శివకుమార్‌ను ఓ ప్రైవేటు కార్యక్రమంలో కలిసినట్లు తెలిపారు. రెండు రోజుల కింద కలిశానని.. ఇందులో ఎలాంటి రాజకీయం లేదన్నారు. శివకుమార్ నాకు మిత్రుడని పేర్కొన్నారు. ప్రస్తుతం తన వయసు 71 సంవత్సరాలని.. ఈ సమయంలో పార్టీ మారే అవకాశం లేదన్నారు. తాను బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానని.. తమ కుటుంబ సభ్యులు వేరే పార్టీల నుంచి పోటీచేయరన్నారు. ఈ ఐదేళ్లు ప్రజాసేవ చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయనని.. ఇవే నాకు చివరి ఎన్నికలని స్పష్టత ఇచ్చారు.

## టెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

మార్చి 4వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నది. అయితే.. టెట్ నిర్వహించిన తర్వాతనే డీఎస్సీ నిర్వహించాలని డీఈడీ, బీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగులు కోరారు. ఉద్యోగార్థులతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు కూడా టెట్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఇదే విషయమై మాజీ మంత్రి హరీశ్‌రావు.. సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ కూడా రాశారు. టెట్ నిర్వహించక పోవడం వల్ల ప్రస్తుతం విడుదలైన డీఎస్సీ–2024 ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అర్హతను అనేకమంది కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుడు సెప్టెంబర్‌లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం టెట్ నిర్వహించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టెట్ నిర్వహించలేదని పేర్కొన్నారు. గత డిసెంబర్‌లో డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులు దాదాపు 50 వేల మంది ఉన్నారని వివరించారు. టెట్ నిర్వహిస్తే ఇందులో అర్హత సాధించిన వారందరూ డీఎస్సీ దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డీఈడీ, బీఈడీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వం.. డీఎస్సీ కంటే ముందుగానే టెట్ నిర్వహించాలని నిర్ణయించింది.

## వాహనదారులకు..గుడ్ న్యూస్..

కాగా మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్పీజీ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం రూ.100 తగ్గించింది. ఇదే బాటలో పెట్రోల్, డీజిల్ ధరలనూ తగ్గిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది.
గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు బాగా పెరిగిపోవటంతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోంది. నిత్యవసర వస్తువుల ధరలు సైతం పెరగటంతో మూడు పూటలా కడుపు నిండా తినలేకపోతున్నారు. ఈ క్రమంలో తగ్గిన ఇంధన ధరలు కాస్త ఉపశమనం కలిగిస్తాయని చెప్పవచ్చు. అయితే.. ఎన్నికల సమయంలోనే కేంద్రానికి ప్రజలు గుర్తుకు వస్తారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. పెంచేటప్పుడు అధికంగా పెంచి, తగ్గించేటప్పుడు అరకొర విదిలిస్తున్నాయని ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నాయి.

### అందుబాటులోకి వచ్చిన
## ఎలక్టోరల్ బాండ్ల డేటా..

వెబ్‌సైట్ eci.gov.inలో అందుబాటులోకి తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు బాండ్ల వివరాలను ఈసీ పబ్లిష్ చేసింది. 763 పేజీల్లోని ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసీ బహిరంగ పరిచింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాల వెల్లడిలో పారదర్శకంగా ఉన్నామని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎవరు ఎన్ని బాండ్లు ఎంత మొత్తానికి కొనుగోలు చేశారనే వివరాలను వెల్లడించింది. ఎస్‌బీఐ ఇచ్చిన సమాచారాన్ని యథాతథంగా ఈసీ వెబ్‌సైట్‌లో పెట్టింది. రూ.891 విలువైన ఎలక్టోరల్ బాండ్లను మేఘా సంస్థ కొనుగోలు చేసింది.

### మరో రెండు స్థానాలకు అభ్యర్థులను
## ప్రకటించిన బీఆర్‌ఎస్..

**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి మరో ఇద్దరు అభ్యర్థులను ప్రకటించింది. మల్కాజ్‌గిరి నుంచి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ అభ్యర్థిగా ఆత్రం సక్కు పేర్లను బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఖరారు చేశారు. రాష్ట్రంలోని 17 స్థానాలకు ఇప్పటి వరకు బీఆర్‌ఎస్ 11 మంది అభ్యర్థులను ప్రకటించింది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని, పార్టీ ముఖ్యనేతలు, క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు సేకరించి, అందరి ఏకాభిప్రాయంతో పార్టీ అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు.
పార్టీ అధినేత కేసీఆర్ నిన్న చేవెళ్ల నుంచి మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నిజామాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, వరంగల్ నుంచి డాక్టర్ కడియం కావ్య (మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కుమార్తె) కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటికే ఖమ్మం (నామా నాగేశ్వరరావు), మహబూబాబాద్ (మాలోత్ కవిత), మహబూబ్‌నగర్ (మన్నె శ్రీనివాస్‌రెడ్డి), కరీంనగర్ (బోయినపల్లి వినోద్‌కుమార్), పెద్దపల్లి (కొప్పుల ఈశ్వర్) స్థానాలను ప్రకటించారు.

## నైట్‌బజార్ స్టాళ్లు మహిళా సంఘాలకు

### శిల్పారామం పక్కన స్టాల్స్‌ను పరిశీలించిన సీఎం



హైదరాబాద్, మార్చి 14: శిల్పారామం పక్కన నిరుపయోగంగా ఉన్న స్టాళ్లను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నైట్ బజార్‌లోని 119 స్టాళ్లను 2017 నుంచి నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. రైతు బజార్ తరహాలో స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేలా స్టాల్స్‌ను తీర్చిదిద్దాలని అధికారులకు సీఎం సూచించారు. వీటిని మహిళలకు మాత్రమే కేటాయించాలని ఆదేశించారు. ఇందుకు ఉత్తర్వులను సిద్ధం చేయాలని చెప్పారు.

## జితేందర్‌రెడ్డితో రేవంత్ భేటీ

### పార్టీలో ఆహ్వానించేందుకేనని రాజకీయ వర్గాల్లో ప్రచారం పరామర్శించేందుకే వచ్చారని బీజేపీ నేత వివరణ



హైదరాబాద్, మార్చి 14 : లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ రాష్ట్రంలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. మహబూబ్‌నగర్ టికెట్ ఆశించి భంగపడిన బీజేపీ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లడం రాజకీయ చర్చకు కారణమైంది.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్ గురువారం జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటికివెళ్లి భేటీ అయ్యారు. జితేందర్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించేందుకే సీఎం ఆయన ఇంటివెళ్లారన్న ప్రచారం జోరుగాసాగింది. ఈ వార్తలపై స్పందించిన జితేందర్‌రెడ్డి అలాంటిదేమీ లేదని వివరణ ఇచ్చారు.

తనకు టికెట్ దక్కకపోవడంతో పరామర్శించేందుకే సీఎం వచ్చారని, తమ మధ్య ఎలాంటి రాజకీయ చర్చ జరగలేదని స్పష్టంచేశారు. తాను బీజేపీలోనే ఉన్నానని, తన భవిష్యత్తును పార్టీయే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. టికెట్ దక్కకపోవడం బాధ కలిగించినా, పార్టీలో కొనసాగాలా? వద్దా? అనేదానిపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని జితేందర్‌రెడ్డి స్పష్టంచేశారు.

### తెలంగాణలో పెరుగుతున్న
## ఉష్ణోగ్రతలు...

ఇదే విధంగా కొనసాగితే [illegible] చివరి నాటికి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని ఐఎండీ అధికారులు వివరిస్తున్నారు.
బయటికి వెళ్లేవారు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు : ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఎండల్లో తిరిగేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని వైద్యులు సూచిస్తున్నారు. ఇలాంటి సమయంలో బీపీ, షుగర్, గుండె జబ్బులు, చర్మవ్యాధులున్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని వైద్యులు అంటున్నారు. ఈ ఎండల్లో బయట ఎక్కువగా తిరగడం వల్ల శరీరం పొడిబారడం, ఎర్రగా మారడం, దురదలు, వాంతులు, స్పృహ కోల్పోవడం వంటివి సంభవించినప్పుడు తప్పక వైద్యులను సంప్రదించాలి.
ఈ సమయంలో ఎక్కువగా ఓఆర్‌ఎస్, కొబ్బరి నీళ్లు, లేదా ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం వంటివి తీసుకుంటే డీహైడ్రేషన్ గురికాకుండా వుంటారని తెలిపారు. ఇంతటి ఎండల్లో వ్యాయామం చేసేవాళు సూర్యోదయానికి ముందే వ్యాయామం చేస్తే మంచిదని చెబుతున్నారు. ఉదయం పదకొండు నుంచి మధ్యాహ్నం 3.30 గంటల మధ్య ప్రజలు బయటకు వెళ్లకపోవటమే మంచిదని ఐఎండీ నిపుణులు సూచిస్తున్నారు. ఇక, ఈసీజన్‌లో నాన్‌వేజ్ ఎంత తక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి అంతమంచిదని నిపుణులు అంటున్నారు.

## వచ్చే ఏడాది నుంచి అంగన్‌వాడీల్లో నర్సరీ

### లింగవివక్ష చూపకుండా పిల్లలను పెంచాలి
### స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

రవీంద్రభారతి, మార్చి 14: పిల్లలను లింగవివక్ష లేకుండా పెంచాలని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తల్లిదండ్రులకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో ఉమెన్స్ అచీవర్స్ అవార్డ్స్–2024 కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ఇటీవల చాలామంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని, పౌష్ఠికాహారలోపం వల్లే ఈ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.

అంగన్‌వా డీ కేంద్రాల్లో వచ్చే విద్యాసంవత్సరం నుం చి నర్సరీ తరగతులను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు శానిటరీ న్యాప్కిన్ కిట్లను అందిస్తామని చెప్పారు. అనంతరం వివిధ రంగా ల్లో రాణిస్తున్న దాదాపు 200 మందికి మంత్రి అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహిళా శిశుసంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వివిధ రంగాల మహిళా ప్రముఖులు పాల్గొన్నారు.



### ఒంటిపూట బడులు
## నేటి నుంచే

**హైదరాబాద్, మార్చి 14 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తప్పకుండా ఒంటిపూట బడులను అమలులోకి తీసుకురావాలని ఆదేశించారు. లేనిపక్షంలో అన్ని రకాల చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.
దీనిపై ఇప్పటికే డీఈవోలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట తరగతులు ఉంటాయని వెల్లడించారు. ప్రతి పని దినం నాడు 12.30 గంటలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని స్పష్టంచేశారు. పదోతరగతి పరీక్షలకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు.

## దూకుడు పెంచిన బీజేపీ

బిజెపి నేతలు భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. మల్కాజ్గిరి లోక్‌సభ పరిధిలో 1.3 కిలోమీటర్ల మేర ప్రధాన మంత్రి రోడ్ షో జరగనుంది. ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించిన ఈసీ: కనిపించని అదానీ, రిలయన్స్, టాటా ఇక మార్చి 16వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ నాగర్ కర్నూల్ లో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. అలాగే మార్చి 18వ తేదీన జగిత్యాలలో జరుగుతున్న భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో రెండు చోట్ల కూడా ప్రధాని మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయడానికి బీజేపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. %ూ్రా జూా% ఉద్యోగులకు షాకిచ్చిన %ూ్రా% పోలీసులు ఎ %వశ్రీబన్రబ ాాఅవఅఅఎఱఖ% ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను సక్సెస్ చేయడానికి, మోడీ మేనియా మరోమారు దేశంలో ఉందని ప్రూవ్ చేయడానికి తెలంగాణ బిజెపి శ్రేణులు సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు సన్నాహక సమావేశాలను నిర్వహిస్తూ, పార్టీ శ్రేణులలో, కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. తెలంగాణపై బిజెపి అగ్రనాయకత్వం బోలెడు ఆశలు పెట్టుకున్న నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో మూడు రోజులపాటు పర్యటించనున్నారు. మరి మోడీ పర్యటనలు బిజెపికి ఏమాత్రం లాభం చేకూరుస్తాయి? గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాని క్రమంలో వచ్చే లోక్సభ ఎన్నికలలో బిజెపి తెలంగాణలో ఏ మేరకు సక్సెస్ అవుతుందనేది తెలియాల్సి ఉంది.

# కేన్సర్ రోగుల సేవలకు సీఎం రేవంత్ చేయూత...

## బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి లీజు గడువు పెంపు సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నామ, బాలకృష్ణ...





**ఖమ్మం/ తల్లాడ మార్చి 14 (అక్షరంన్యూస్)**

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి 24 సంవత్సరాలుగా రోగులకు విశిష్ఠ సేవలందిస్తోంది. కేన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ , బోర్డు సభ్యుడు నామ నాగేశ్వరరావు, ఇతర బోర్డు సభ్యులు వైద్య సిబ్బంది సహాయ సహకారాలతో దేశంలోనే అత్యున్నత కేన్సర్ హాస్పిటల్ లో ఒకటిగా పేరొందిింది. గత ఇరవై నాలుగు ఏళ్లుగా కేన్సర్ రోగులకు వైద్య సేవలు అందిస్తున్న హైదరాబాద్ నగరంలోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ భూమి లీజు గడువును మరో 30 సంవత్సరాల పాటు పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, సమాజ సేవకుడు, మానవతావాది , పేదల పక్షపాతి, కేన్సర్ ఆసుపత్రి ట్రస్టు బోర్డు డైరెక్టర్ నామ నాగేశ్వరరావు గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అతని నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ళు

కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ల ప్రస్థానం... కేన్సర్ రోగులకు సేవలందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ కు లీజు గడువు పెంపు పట్ల నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. 24 ఏళ్లుగా కేన్సర్ రోగులకు బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి అందిస్తున్న సేవలు, రీసెర్చి ఇనిస్టిట్యూట్ లో కేన్సరు పై సాగుతున్న పరిశోధనల గురించి నామ నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. బసవతారకం హాస్పిటల్ సేవలను అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి నామ సేవలను కొనియాడారు. ఆసుపత్రి ట్రస్టు ఛైర్మన్, సినీనటుడు నందమూరి బాలకృష్ణ ,బోర్డు డైరెక్టర్ల తరుపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్టీఆర్ కోసం నామ ఆరాటం...

స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఖమ్మం పట్టణంతోపాటు పార్లమెంటులో పెట్టించిన ఘనత మన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావుదే. పార్లమెంటులో నామ చేసిన పోరాటంతోనే కేంద్రప్రభుత్వం పార్లమెంట్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. దీంతోపాటు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ఖమ్మం ఎంపీ, లోక్ సభ పక్ష నాయకుడు నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దీనికోసం రాజీలేని పోరాటం సాగించారు.



అభివృద్ధితోపాటు స్వచ్ఛంద సేవలే నామ ఆశయం..

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంతోపాటు తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ఎంపీగా, లోక్ సభ పక్ష నేతగా సమర్థంగా పనిచేస్తూనే పేదల కోసం నామ నాగేశ్వరరావు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక వైపు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ట్రస్టు డైరెక్టరుగా రోగులకు సేవలు అందిస్తూనే మరో వైపు తన సొంత నిధులతో తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్టును ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలను వివిధ రకాల సంక్షేమ పనులకు విరాళంగా అందిస్తున్నారు.

విద్యార్థుల చదువుకు ఆర్థికసాయం..

వేలాదిమంది పేద విద్యార్థుల చదువుల కోసం నామ ఆర్థిక సాయం అందిస్తున్నారు. విద్యార్థి దశలో చదువుకునేందుకు తాను పడిన కష్టాలు ఎవరూ పడకూడదని నామ నాగేశ్వరరావు పేద విద్యార్థుల చదువుకు చేయూత అందిస్తూ పేదల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎన్నెన్నో స్వచ్ఛంద సేవలు చేస్తున్న నామ నాగేశ్వరరావును మనమందరం ఆశీర్వదిద్దాం.

కుమారుడి పెళ్లికి రావాలని సీఎం రేవంత్ కు నామ ఆహ్వానం...

ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ – శేష మన్నో జ్యోతి వివాహా మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి కుమారుడి వివాహా పత్రికను అందజేసి, ఆహ్వానించారు. నామ వెంట ఆయన సోదరుడు నామ రామారావు, కుమారుడు భవ్య తేజ ఉన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి....!

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.**

**-కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపార అభివృద్ధికి అందించే పలు పథకాలను మహిళలు వినియోగించుకోవాలి.**

**-మన నైపుణ్యాలతో పకడ్బందీగా మార్కెటింగ్ చేసుకోవాలి.**

**-వేములవాడ మండలం అనుపురం గ్రామంలో స్వశక్తి మహిళా సంఘాలకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.**









**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చు - 14 (అక్షరం న్యూస్):**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ వేములవాడ మండలం అనుపురం గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో స్వశక్తి మహిళా సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మిల్లెట్స్ తిను బండారాల తయారీ, టైయిలరింగ్ పై అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను అదనపు కలెక్టర్ పి గౌతమితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వశక్తి మహిళా సంఘాలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. మిలెట్స్ వినియోగించు కొని తయారుచేసిన తినుబండారాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనం తయారు చేసే మిల్లెట్ తినుబండారాలకు బహిరంగ మార్కెట్లో ఉన్న డిమాండ్, మార్కెటింగ్ చేయు విధానం పై కలెక్టర్ చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించడానికి పలు పథకాల కింద తక్కువ వడ్డీకి, సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం టైయిలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళల వివరాలు, టైయిలరింగ్, ఫ్యాషన్ డిజైన్ లో అందిస్తున్న శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు 2 నెలల పాటు టైయిలరింగ్ లో పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన తర్వాత నైపుణ్యాలను బహిరంగ మార్కెట్లో ప్రణాళిక తో వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు యూనిఫాంలు, గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యత మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగిస్తుందని తెలిపారు. మహిళా సంఘాలు ప్రైవేట్ మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆర్డర్లను సైతం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. హైదరాబాద్ ,కరీంనగర్ ,వరంగల్ వంటి పట్టణాలలో ఉన్న వస్త్ర పరిశ్రమలతో అనుసంధానం అవ్వాలని, మార్కెట్ లో మన నైపుణ్యాలను పక్కాగా మార్కెటింగ్ చేసుకోవాలని, వీ హబ్ వంటి సంస్థలను వినియోగించుకొని ప్రైవేట్ ఆర్డర్లను సైతం చేజిక్కించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూట ఇరవై మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా

**కమిషనర్ శ్రీకాంత్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 14/అక్షరం న్యూస్:

నూట ఇరవై మైక్రాన్ ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా విధించడం జరుగు తుందని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి.హెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు.కమీషనర్ ఆదేశాలతో హెల్త్ అసిస్టెంట్ కిరణ్,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ ఆధ్వర్యంలో మునిసిపల్ సిబ్బంది గురువారం కళ్యాణ్ నగర్,లక్ష్మీ నగర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.జ్యూస్ సెంటర్లు, మద్యం దుకాణాల్లో ప్లాస్టిక్ గ్లాసులు వాడవద్దని అవగాహన కల్పించారు.ఈ తనిఖీలలో ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,నగర పాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏరియాలో భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించేందు ఐఎన్టియుసి కృషి

**ఏరియా ఐఎన్టియుసి బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో జీ.ఎం తో పరిచయ కార్యక్రమం**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.14/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తామని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, ఐఎన్టియుసి సీనియర్ నాయకులు ఆల్బర్ట్ సమక్షంలో ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జీఎం మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో భద్రత తో కూడిన ఉత్పాదకత సాధించేందుకు కృషి చేయాలని, ఉద్యోగుల సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. త్యాగరాజన్ మరియు రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను ఉత్పాదకత మరియు ఉత్పత్తి లో అన్ని విధాల సహాయ సహకారాలు సింగరేణి సంస్థకు అందిస్తామని కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, కార్మికుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బ్రాంచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లింకు రోడ్డు మంజూరు చేయాలని ఇందిరాకు వినతి పత్రం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి 14 :**

మండలంలో ని కోడూరు నుండి లింగాల ఘనపూర్ మండలం లోని చీటూరు లింక్ రోడ్డు మంజూరు చేయాలనీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగాపురం ఇందిరా ను కలిసి శుక్రవారం కోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ గుర్తు%శీ%దని తాను ఎన్నికల్లో గెలువ కపోయినా సంబంధిత మంత్రి గారి తో మాట్లాడి రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పూజరి మదన్ మోహన్ గౌడ్ ,శగంటి అంజయ్య, సానికే చెంద్రయ్య ,షాగంటి పార్యారా ములు ,బండ అనిల్ పాల్గొన్నారు.

## వేసవిలో నీటి కొరత లేకుండా చేస్తా

**-ఎంపీఓ వెంకటేశ్వర్లు..**

**భద్రాద్రి కొత్తగూడెం ,పినపాక,మర్చి15(అక్షరం న్యూస్):**



పినపాక మండలం తోగ్గూడెం గ్రామాన్ని ఎంపీఓ వెంకటేశ్వరరావు గురువారం సందర్శించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని నీటి వసతిని పరిశీలించారు. క్రిందిగుంపులోని ప్రతీ ఇంటికి తిరిగి నీళ్లు సక్రమంగా వస్తున్నాయో లేదో స్వయంగా పరిశీలించారు. నీళ్లు వస్తున్నప్పటికీ నీటిని నిలువ చేసుకోవడానికి సరైన వసతులు ఏర్పాటు చేసుకోలేక పోవడాన్ని గుర్తించారు. ప్రతీ ఒక్కరూ కూడా నీటిని నిలువ చేసుకోవడానికి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఇంటికి కూడా నీటిని అందించడమే లక్ష్యమని , వేసవిలో ఏ ఒక్క కుటుంబమూ కూడా నీటి సమస్యతో ఇబ్బంది పడకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసి చింతపంటి సత్యం, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి జీపీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**జనగామ జిల్లా /రఘునాథపల్లి, /( అక్షరం న్యూస్) మార్చి 14:**

రఘునాథపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో వసూలు కావాల్సిన ఇంటి పన్నులతో పాటు ఇతరత్రా ఆదాయ వనర లకు సంబంధించిన వసూళ్లు డిమాండ్ మేరకు వసూలు అయ్యాయా.. లేదా అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీకి సంబందించిన ఆదాయం, వ్యయం వివరాలను తెలిపే పలు రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్నులు, జీపీకి రావాల్సిన వసూళ్లను ఈ నెలాఖరు లోపు తప్పనిసరిగా వసూలు చేయాలని జీపీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జడ్పీటిసి బొల్లం అజయ్మణికంఠ, ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత పనులు చేసిన వాలంటీర్లు.

**కరీంనగర్/సైదాపూర్,మార్చి14(అక్షరం న్యూస్):**

మండలంలోని లస్మన్నపల్లి లోఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నాల్గవ రోజు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించారు.గురువారము మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చెట్లకు నీళ్ళు పట్టారు,గ్రామంలో చెత్త చెదారం తీసి వేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి,కోమల,పి హరీష్, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రతి గ్రామానికి లింకు బీటీ రోడ్ నిర్మాణం

## ఎమ్మెల్యే విజయ రమణారావు





**ఓదెల/ పెద్దపల్లి మార్చి 14(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని నాము సాని పల్లి నుండి లక్ష్మీపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావుకు గ్రామస్తులు గ్రామ అధ్యక్షులు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా మూడు కోట్ల డిఎంఎఫ్టి నిధులతో నా ముసాని పల్లె నుండి లక్ష్మీపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి గ్రామానికి లింకు తారు రోడ్డు నిర్మాణాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా రైతుల ఎలాంటి అవస్థలు లేకుండా అన్ని గ్రామాలకు లింకు రోడ్లు నిర్మాణం చేపడతామని ప్రతి గ్రామాన్ని కలుపుకొని రహదారులు నిర్మిస్తామని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అన్ని అమలు పరుస్తామని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు అవుతున్న ఆరు సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిర్విఘ్నంగా అమలుపరుస్తున్నామని మహిళలకు అభయాసం గానీ ఫ్రీ బస్సు గానీ 500 కు గ్యాస్ గాని ఇందిరమ్మ ఇల్లు గృహజ్యోతి 200 యూనిట్లు కరెంటు ఫ్రీ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు అదేవిధంగా ఎవరైతే ఫ్రీ కరెంటు జీరో బిల్లు రావడం లేదు వారు సంబంధిత ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి తమ మీటరుకు ఉన్న యుఎస్ నెంబర్ను ఎంటర్ చేయించుకోవాలని అన్నారు దానికోసం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా ప్రతి రైతు కండ్లల్లో ఆనందం చూడడం మే మా లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్సారెస్పీ కెనాల్ మీద ఆధారపడి చాలామంది పంటలు సాగు చేయడం జరిగిందని రైతులు పంటలు ఎండిపోకుండా చూసే బాధ్యత మాదని తప్పకుండా వాటికోసం అహోరాత్రులు కష్టపడి అధికారులతో మాట్లాడి మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి నీళ్లు తీసుకురావడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదని అన్నారు టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అధో గతి పాలు చేశారని అదే పార్టీ వాళ్లు ఇప్పుడు మళ్లీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలు ఎట్టి పరిస్థితిలో నమ్మకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఎంపీపీ కూనారపు రేణుకాదేవి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్లు చింతం కుమారస్వామి ఎంపీటీసీలు గోపు లావణ్య నారాయణరెడ్డి మాజీ సర్పంచులు సామ శంకర్ ఈరవేనా శంకర్ నాయకులు బైరి రవి గుండేటి ఐలయ్య యాదవ్ పడాల రాజు రెడ్డి రజనీకాంత్ చీకట్ల మొండయ్య గోపగోని సారయ్య గౌడ్ కలవ శ్రీరాంపూర్ మండల పార్టీ అధ్యక్షులు గాజువేన సదయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఉండి మునీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి ఎంపీటీసీ రావి సదానంద మాజీ సర్పంచులు అరెల్లి రమేష్ మంద వెంకన్న మాదాద్ సతీష్ కొండల రాజేశం కాసేపు కొమరయ్య తోపాటు కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు

# పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**- ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ. 8,60,000/-ల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.14/ అక్షరం న్యూస్**

జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలో పనిచేస్తూ గత సంవత్సరం అక్టోబర్ నెలలో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన చేతుల మీదుగా రూ. 8,60,000/-ల రూపాయల నగదును చెక్కు రూపంలో అందజేశారు. ఈ నగదులో భద్రతా ఎక్స్రేషియా రూ.8,00,000/- కార్పస్ ఫండ్ రూ.50,000/- మరియు విడో ఫండ్ 10,000/- రూపాయల చెక్కు రూపంలో వారి కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలియజేసారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ తరపున ఎలాంటి అవసరమున్నా వెంటనే తమని సంప్రదించాలని సూచించారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ తమ ఆరోగ్యాల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ఆర్ కేఎస్ సభ్యత్వ నమోదు జయప్రదం చేయండి

**రాష్ట్ర నాయకులు రాసమల్ల కొమురయ్య**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 14:**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం( బిఎన్ఆర్ కెఎస్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ బిఎన్ఆర్ కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పిలుపునిచ్చారు. గురువారం రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామ కమిటీ సభ్యుల సమావేశంకు రాసమల్ల కొమురయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ రంగాల కార్మికులు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. సభ్యత్వం ఉంటేనే కార్మికులకు ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలు అందడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కంచనపల్లి గ్రామ అధ్యక్షులు పల్లె రాములు, గ్రామ మాజీ అధ్యక్షులు కొంగరి ఎల్లయ్య, నక్క యాదగిరి, చాగంటి కృష్ణ, కందుకూరి ఎల్లయ్య, గొల్లూరి సామెల్, చాగంటి వంశీ, సాధుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ చరిత్రలో యు.రాములు చరిత్ర స్థాయిగా ఉంటుంది.

**యు.రాములు పేరు చిరస్థాయిగా ఉండే విధంగా మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం.**
**జూపాక శ్రీనివాస్.**
**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి.**





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 14/అక్షరం న్యూస్:**

గోదావరిఖనిలోని కామ్రేడ్ యు.రాములు స్మారక స్తూపం వద్ద గురువారం ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు, అమరుడు కామ్రేడ్ యు రాములు 20వ వర్ధంతి సభ జరిగింది.స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి జెండాను ఆవిష్కరించారు.ఈ సభలో ముఖ్య వక్తగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సంఘటిత ఆ సంఘటిత రంగ కార్మిక వర్గ హక్కుల కోసం కామ్రేడ్ రాములు తన చివరిదాకా పోరాడాడు.సింగరేణిలో గని కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించాడు. సింగరేణిలో జరుగుతున్న ప్రైవేటీకరణ వ్యతిరేకంగా అనేక సమ్మెలకు నాయకత్వం వహించాడు. కామ్రేడ్ యు రాములు పేరు విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా ఉంటుంది. ఆయన ఆశయాలను తుదికంటా కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి.

యు రాములు పేరు చిరస్థాయిగా ఉండే విధంగా ఆయన పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తాం అన్నారు.విద్య,వైద్యం,ఉపాధి లక్ష్యంగా ఈ ట్రస్ట్ పనిచేస్తుంది.త్వరలో ఏర్పాటు చేయబోయే ట్రస్ట్ కు అన్ని వర్గాల ప్రజలు కార్మికులు సంఘటిత సంఘటిత రంగ కార్మిక వర్గం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కొంతమంది యు.రాములు పేరు ఎత్తే అర్హత లేని వారు కూడా పోరాట పోజులు కొడుతూ వర్ధంతి సభలు జరుపుతున్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనించాలని యురాములు ఆశయాలు ఎవరు ముందుకు తీసుకు వెళ్తున్నారో ప్రజలంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.విప్లవ పార్టీలలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే కామ్రేడ్ యు రాములు హత్యపై మరింత లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు .ఈ ప్రాంతంలో యు.రాములు స్మారక గ్రంథాలయాన్ని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.




ఈ వర్ధంతి శుభ కార్యక్రమంలో యూ రాములు సహోదరుడు యు శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, పివైఎల్ రాష్ట్ర నాయకులు భూషణ వేణి పిఓడబ్లు రాష్ట్ర నాయకురాలు రమాదేవి,మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు శంకర్, మార్త రాములు, పెండ్యాల రమేష్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాధ, గూడూరి వైకుంఠం, కట్ట తేజేశ్వర్, ఇనుగాల రాజేశ్వర్, తూళ్ల శంకర్, కొయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, కొట్టే తిరుపతి, కొట్టే స్వరూప, పెండ్యాల ఓదెలు, కలవల రాయమల్లు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు లో క్వార్టర్స్ కోల్పోతున్న కార్మికులకు సెక్టార్ వన్‌లో కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ కేటాయించాలి.

**చిరు వ్యాపారులకు అదే స్థలంలో షెడ్లు తిరిగి నిర్మించి ఇవ్వాలి.**
**ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ డిమాండ్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 14/అక్షరం న్యూస్:**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సెక్టార్ వన్ లో రోడ్డు వెడల్పు లో క్వార్టర్స్ కోల్పోతున్న కార్మికులకు సెక్టార్ టూ కాకుండా సెక్టార్ వన్ లో కౌన్సెలింగ్ ద్వారా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ సింగరేణి యాజమాన్యం ను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు వెడల్పు చేయడం మంచిదే ఐనప్పటికీని గత ముప్పై ఏళ్ల నుంచి సెక్టార్ వన్ లో ఉంటున్న కార్మికులు పిల్లలు పెద్దవాళ్లు కాగా, తల్లి దండ్రులు వృద్ధాప్యంలో వారి అవసరాల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి షెడ్లు నిర్మించుకున్నారని, వారికి యాజమాన్యం సెక్టార్ వన్ లో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ కౌన్సెలింగ్ ద్వారా కేటాయించకుండా, సెక్టార్ టూ లో ఉన్న క్వార్టర్స్ కు వారిని వెళ్ళాలని అనడం సరైంది కాదని ఆయన అన్నారు.సెక్టార్ వన్ లో ఎన్నో క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయని, వాటిని కౌన్సెలింగ్ ద్వారా వారికి కేటాయించాలని, అదే విధంగా వారికి సెటిలింగ్ అలవెన్సులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రోడ్డు వెడల్పు కార్యక్రమంలో చిరు వ్యాపారులకు చెందిన షెడ్లు కోల్పోతున్నందున వారికి షెడ్లను తిరిగి నిర్మించి ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు.

# "రాతి చెరువు కబ్జా" చోద్యం చూస్తున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు

**- రాతి చెరువు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**- బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్**

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.14/ అక్షరం న్యూస్ :**

పాల్వంచ పట్టణ పరిధిలోని రాతిచెరువు బఫర్ జోన్ లో చెరువు స్థలాన్ని కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని నిర్మాణాలు చేపడుతున్నా చోద్యం చూస్తున్న మున్సిపల్, రెవిన్యూ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షల రూపాయలు చేతులు మారడం వల్లనే రెండు శాఖలకు సంబంధించిన అధికారులు మౌనంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు యదేచ్ఛగా కబ్జాలకు గురవుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. పేదలు ఇంటికోసం నిర్మాణాలు చేపడితే అత్యుత్సాహం చూపించే మున్సిపల్ అధికారులు బడా బాబులు, వ్యాపారస్తులు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతున్నా చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి రాతి చెరువు బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, జెట్టి ఆనందరావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# భవిత పాఠశాలల మౌలిక సౌకర్యాలు కల్పించాలి

**-దివ్యాంగులకు సేవ చేస్తే దైవ సేవతో సమానం :సతీష్ గుండపునేని**
**- ఇందిరానగర్ భవిత పాఠశాలకు ఆట వస్తువులను అందించిన టీవీపీఎస్ సభ్యులు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.14/ అక్షరం న్యూస్**

భవిత పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని , దివ్యాంగులకు సేవ చేస్తే దైవ సేవతో సమానమని టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సతీష్ గుండపునేని అన్నారు. పాల్వంచ పట్టణ ఇంద్రానగర్ కాలనీలోని భవిత సెంటర్లో ( మానసిక వికలాంగుల పాఠశాల) గురువారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ కార్యక్రమానికి తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘ(టివిపిఎస్) సభ్యులు పాల్గొని ఉపాధ్యాయులను, ఫిజియోను అభినందించారు. ఈ సందర్భంగా భవిత సెంటర్ దివ్యాంగ పిల్లలకు కావలసిన ఆట వస్తువులు మౌలిక సదుపాయాలను ప్రధానోపాధ్యాయురాలు మేకల జ్యోతి రాణి, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, వి జేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేస్తే దైవ సేవతో సమానమని, జిల్లావ్యాప్తంగా ఉన్న భవిత పాఠశాలలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటికి కావాల్సిన ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు, వారి మానసిక అభివృద్ధికి తోడ్పడే ఆట వస్తువులు సమకూర్చాలని కరోనా తర్వాత చాలా భవిత సెంటర్లు మూతపడ్డాయని దానివలన కొన్ని మారుమూల ప్రాంతాలలో సేవలు అందక చిన్నారులు వారి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వీటి పై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తే ఈ దివ్యంగా పిల్లలు సైతం సామాన్య పిల్లలతో పోటీపడేలా తీర్చిదిద్దగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజేఏసీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, లక్ష్మీదేవి పల్లె మండల అధ్యక్షులు చాంద్ పాషా ,మహిళా నాయకురాలు శైలజ, భవిత, ఉపాధ్యాయులు జానకి, స్వప్న, ఫిజియోథెరపిస్ట్ రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం కాంగ్రెస్‌కే సాధ్యం

**-16 కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం చారిత్రాత్మక నిర్ణయం : కొత్వాల**
**-పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులకు పాలాభిషేకం**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.14/ అక్షరం న్యూస్**

16 కుల సంఘాలకు ఒకే సారి కార్పొరేషన్ లు ఏర్పాటు చేయడం కాంగ్రెస్ కే సాధ్యం అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని 16 కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, ఈ విషయాన్ని హర్షిస్తూ జిల్లా పెరిక సంఘం ఆధ్వర్యంలో పాల్వంచలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. బాణా సంచా పేల్చారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 16 కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, అంకతం ఉమా మహేశ్వరరావు, బరపటి ప్రసాద్, బొలిశెట్టి రంగా రావు, బుడగం విజయ్ కుమార్, పారిపర్తి వెంకన్న, అచ్చా కోటిలింగం, యర్రంశెట్టి మధుసూదన్ రావు, కట్టా సోమయ్య, గుడ్డు రవి, బొలిశెట్టి లింగయ్య, భాను, నల్లపు నాగేందర్, ఆకిరెడ్డి శ్రీను, వడ్డాణపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు చొప్పదండి జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థుల ఎంపిక



చొప్పదండి /కరీంనగర్,మార్చి 14 (అక్షరం న్యూస్ )

ఈనెల 15వ తేదీ నుండి నిర్మల్ లో జరిగే ఎనిమిదవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొనే కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి విద్యార్థులు పి అఖిల కే అంజలి, ఎన్.అక్షిత( ఎనిమిదో తరగతి )ఎంపికైనారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ తెలిపారు.కరీంనగర్ లో జరిగిన జిల్లా సెలక్షన్ల లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలు ఎంపికైనారుని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు , శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజు రెడ్డి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు రభీనా జలపతి, జేలీలు, సత్యనారాయణ, నాగభూషణం, వీరేందర్, పుష్పలత ,శారద, సమత, రేణుక విద్యార్థులకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా చొప్పదండిలోని శివ కేశవ ఆలయ జాతర మహోత్సవం

**ప్రతీ సంవత్సరము శివరాత్రి పండుగ తర్వాత ఆరవ రోజున జరిగే జాతర మహోత్సవం**



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 14 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో గురువారం రోజున జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రతీ సంవత్సరము శివరాత్రి పండుగ తర్వాత ఆరవ రోజున జరిగే జాతర మహోత్సవం ఈ సంవత్సరము గురువారం రోజున జరిగింది. ఏంతో ప్రాముఖ్యత కలిగిన చొప్పదండి పట్టణం లోని ప్రాచీన శివ కేశవ ఆలయం కి శివరాత్రి పర్వదినమున, జాతర మహోత్సవం రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. గురువారం రోజున జాతర మహోత్సవం కి కూడా పెద్ద సంఖ్య లో భక్తులు వచ్చారు. ఉదయం అయిదు గంటల నుంచే భక్తులు ఆలయానికి వచ్చారు. ఈ సంవత్సరము ఉదయం నుండి రాత్రి వరకు జాతర కార్యక్రమం కి భక్తులు వచ్చారు. జాతర సందర్భంగా ఆలయం చుట్టూ వివిధ రకాల ఆట వస్తువుల, బొమ్మల, మహిళల అలంకరణ దుకాణాలు,చిన్న పిల్లలు ఆడుకునే వస్తువుల దుకాణం లు ఏర్పాటు చేసినారు. ఈ యొక్క దుకాణం లలో భక్తులు, మహిళలు, చిన్నపిల్లలు వారికి సంబందించిన వస్తువులను కొనుగోలు చేసినారు. యువకులు ఉత్సాహం గా జాతరలో వారి స్నేహితుల బృందంతో జాతర ప్రాంగణము చుట్టూ ఉత్సాహం గా తిరిగినారు.జాతర లో తినుబండారాల దుకాణం లు, ఐస్ క్రీం స్టాల్స్ ని కూడా ఏర్పాటు చేసినారు. మొత్తానికి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది.

## పద్మశాలి కార్పొరేషన్ ను ప్రకటించినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**పాలాభిషేకం చేసిన చొప్పదండి పద్మశాలి సంఘం సభ్యులు**



చొప్పదండి /కరీంనగర్,మార్చి 14 (అక్షరం న్యూస్ )

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 16 కులాలకు కార్పొరేషన్ లు ప్రకటించిన సందర్భంగా గురువారం రోజు చొప్పదండి లోని నేతన్న విగ్రహం దగ్గర చొప్పదండి పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నూతనముగా పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షులు మచ్చ రమేష్,చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దండే రమాదేవి, మండల గౌరవ అధ్యక్షులు గాజంగి రాములు, పట్టణ చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమల్ల నరసయ్య,కుల సంఘం ఉపాధ్యక్షులు వల్లాల నాగేష్,ఎన్నం మునీందర్,పట్టణ కోశాధికారి దండే లింగన్న,మారం పెల్లి నాగభూషణం,జక్కని మల్లేశం, మంచికట్ల విఠల్, కళ్యాణపు శ్రీనివాస్,దూస కైలాసం ,చెటిపెల్లి శ్రీనివాస్,ఎలిగేటి శ్రీనివాస్,పెంటి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ఎల్లమ్మ పట్నాలకు ఎంపీ బండి సంజయ్‌కి ఆహ్వానం



చొప్పదండి లో ఎల్లమ్మ పట్నాలకు రావాలని ఎంపీ కి ఆహ్వానం

ఆహ్వానించిన గౌడ యువజన సభ్యులు

చొప్పదండి/ కరీంనగర్,మార్చి 14 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో ఈ నెల 17 నుండి 20 వరకు నిర్వహించే రేణుక పట్నాల మహోత్సవానికి హాజరుకావాలని చొప్పదండి గౌడ యువజన సభ్యులు బుధవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను కలిసి పట్నాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడ యువజన సభ్యులు బత్తిని ప్రశాంత్ గౌడ్, పూదరి మధు గౌడ్, బొడిగె గంగరాజు గౌడ్, బోడిగే సాయి కృష్ణ గౌడ్, కట్ల ఉపేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల

**634 మంది ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు బోర్లు వేసుకునేందుకు అనుమతి మంజూరు**




భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మార్చి.14/ అక్షరం న్యూస్‌బీ మారుమూల గిరిజన గ్రామాలకు త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశపు హాలులో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా అటవీశాఖ అధికారి కోటేశ్వరరావు, తదితర అధికారులతో జిల్లాస్థాయి ఆర్ ఓ ఎఫ్ఆర్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూసుకుంట, ఆళ్లపల్లి, కరకగూడెం వంటి మారుమూల గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 634 మంది ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు బోర్లు వేసుకునేందుకు అనుమతి మంజూరు చేశారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో భాస్కర్ నగర్ రోడ్డు కి సంబంధించి త్వరితగతిన ఫామ్ బి రిపోర్టు ఇవ్వాలని డీఎఫ్ఓ కోటేశ్వరరావును ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ , కర్కగూడెం జెడ్పీటీసీ కాంతారావు, కలెక్టరేట్ ఓఎస్డి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయండి



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మార్చి.14/ అక్షరం న్యూస్‌బీ భద్రాచల రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాచలం రామాలయ అభివృద్ధి ప్రణాళిక మరియు భూసేకరణ తదితర అంశాలపై దేవాదాయ, రెవెన్యూ, భూమి మరియు కొలతలు, గ్రామపంచాయతీ మరియు ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భూసేకరణ కు భద్రాచలం తాసిల్దార్, గ్రామపంచాయతీ ఈవో, రామాలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మండల సర్వేయర్ తో కూడిన జాయింట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీ ఆలయ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణకు సంబంధించిన ప్రణాళికలను మూడు రోజుల్లోగా నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇవ్వవలసిన అనుకూలమైన భూమిని గుర్తించవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసి సోమవారం నాడు నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం రామాలయ భూములకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆలయ ఈవో రమాదేవిని మరియు భద్రాచలం ఆర్డిఓ దామోదర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, భూమి కొలతలు మరియు సర్వే ఏడి కుసుమకుమారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రమాదేవి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, కలెక్టరేట్ భూ సేకరణ సీనియర్ సహాయకులు యాసిన్ పాషా మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాబుల్‌రెడ్డినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కల్పించాలి : నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార స్వామి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 14/ అక్షరం న్యూస్ : మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీస వసతులను ప్రభుత్వం కల్పించాలని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. గురువారం ఆయన క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డితో కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ అనిత పాఠశాల సమస్యలను వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 250 మంది బాలబాలికలు విద్యను అభ్యసిస్తున్నారని, పాఠశాలల్లో విద్యార్థులకు మూత్రశాలలు అధ్వాన్నంగా మారాయన్నారు. బోరు చెడిపోవడంతో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. నీటి సరఫరా లేకపోవడం, పరిశుభ్రంగా లేకపోవడం వంటి స్థితిలో ఉన్నాయన్నారు. దీంతో విద్యార్థులు సరైన సమయంలో కాలకృత్యాలు తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు మరుగుదొడ్లకు వెళ్లాలంటే చాలీచాలని నీటితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి కష్టాలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రానున్న వేసవిలో నీటి కష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని వెల్లడించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ప్రకటనపై సంఘాల హర్షం



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మార్చి14 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండలం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మొన్నటి రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియను క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం హర్షించదగ్గ విషయం.అని మండాల రెడ్డి సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రెడ్డి సోదరుల చిరకాల వాంఛ అయినటువంటి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు లక్ష్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి సంఘాల ఐక్యవేదికలు రెడ్డి జాగృతి సంఘాలు రాష్ట్ర రెడ్డి సంఘాలు చాలా రోజులుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ధర్నాలు రాస్తారోకోలు వినతి పత్రాలు సమర్పించడం లాంటి పోరాట ఫలితమే ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించడం.రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలో ఉన్నటువంటి పేద రెడ్డి బిడ్డలకు ఆర్థిక భరోసా చేకూర్చి వారి స్వావలంబనగా బతుకుదెరువు సాగించడం కోసం అంతేకాకుండా పేద విద్యార్థులు వారి యొక్క విద్యాభివృద్ధి కోసం ఇలా అనేక రకాలుగా రెడ్డి కార్పొరేషన్ ద్వారా పేద రెడ్డిలలో ఒక భరోసా నింపే కార్యక్రమం కలుగుతుంది..కాబట్టి రెడ్డిల చిరకాల వాంఛ అయినటువంటి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటును కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా రెడ్డిలలో ఒక ఆత్మస్థైర్యాన్ని నింపినట్టుగా అయింది.. రెడ్డిలకు అండగా ఉండే ప్రభుత్వానికి అందరు కూడా అండగా ఉంటామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు.రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా హర్షద్వానాలతో కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డమీద శ్రీకాంత్ రెడ్డి,కొత్తపల్లి మాజీ సర్పంచ్ రాజ నర్సింహారెడ్డి,మండల రెడ్డి సంఘం కార్యదర్శి కోరెల్లి రామచంద్ర రెడ్డి, అర్జున్ రెడ్డి, చల్లా సంజీవరెడ్డి, మద్దుల మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి ,అంజిరెడ్డి, లచ్చిరెడ్డి, దేవి రెడ్డి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి,మహిపాల్ రెడ్డి,రామ్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,దుర్గారెడ్డి,మహేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రెడ్డి అన్ని గ్రామాల రెడ్డి అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్కకి ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని ....

**వినతి పత్రం అందజేసిన వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతరాములు**



ఖమ్మం/ వైరా మార్చి 14 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి వైరా మున్సిపాలిటీ పరిధిలో పెరిగిన ఇంటి పన్నులను తగ్గించాలని, ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని వినతి పత్రం అందజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటీ సీతారాములు

## చొప్పదండిలోని ఎల్లమ్మ పట్నాలకు ఎంపీ కి ఆహ్వానం

**-ఎంపీ బండి సంజయ్ ని ఆహ్వానించిన గౌడ సంఘం సభ్యులు**

చొప్పదండి/ కరీంనగర్, మార్చి 14 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో మార్చి 17 ఆదివారం రోజున ప్రారంభమయ్యే గౌడ కులస్తుల ఆరాధ్య దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు, పట్నాలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని చొప్పదండి గౌడ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి పట్టణ గౌడ కుల పెద్దలు పాల్గొన్నారు.



## వైద్య కళాశాల కాంట్రాక్టు నియామకాల ఇంటర్వ్యూ ఐడిఓసి కార్యాలయంలో జరుగును

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.14/అక్షరం న్యూస్

కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన మరియు గౌరవ వేతనం ప్రాతిపదికన (119) వివిధ పోస్టుల కోసం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ ఎల్ లక్ష్మణరావు నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశాల మేరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూను ప్రభుత్వ వైద్య కళాశాల నుండి ఐడిఓసి కార్యాలయం, కాన్ఫరెన్స్ హాల్ కు మార్చడం జరిగింది. కావున అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి ఐడి ఓసి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో 15-03-24 శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కాగలరని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు.

## గుండెపోటుతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 14 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం పోలంపెల్లి గ్రామానికి చెందిన ఖమ్మం తిరుపతి అనే వ్యక్తి పోలంపెల్లి గ్రామ పంచాయితీ ట్రాక్టర్ నడుపుతూ పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.కాగా గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుదవారం హార్ట్ స్ట్రోక్ రావడంతో మృతిచెందాడు.తిరుపతి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సుమారు రెండు సంవత్సరాల క్రితం మృతుని నాన్న, బావ, మృతి చెందగా,మృతుడికి అమ్మ, భార్య, చెల్లి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి అంత్యక్రియలలో తన పెద్ద కుమార్తె తలకొరివి పెట్టిన సందర్భాన్ని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు.చిన్న వయసులోనే ఇంట్లో మగవారు లేకుండా పోవడంతో కుమార్తెల ఏడుపులు అందరినీ కంటతడి పెట్టించాయి. తిమ్మాపూర్ ఎంపీడిఓ టి.విజయ్ కుమార్,ఎపిఓ బి.కిరణ్ కుమార్ తిరుపతి అంత్యక్రియల ఖర్చుల కోసం 15000 రూపాయలను సహాయంగా అందజేశారు.నీరుపేద కుటుంబమైన తిరుపతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బుడిగే అంజయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## మతసామరస్యాన్ని పాటించాలి... ఎస్ఐ వంశీధర్...



మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 14/అక్షరం న్యూస్:-అన్ని మతాలను గౌరవించుకుంటూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కేసముద్రం ఎస్సై వంశీధర్ మత పెద్దలకు సూచించారు.గురువారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వంశీ మాట్లాడుతూ..రానున్న పార్లమెంట్ ఎన్నికలు,పండగల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఉండేందుకు కృషి చేయాలన్నారు.మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, వ్యక్తిగత దూషణలకు పాల్పడే విధంగా పోస్టులు పెట్టడం,విమర్శలు ఆరోపణలు చేయకూడదని చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ మతాలకు చెందిన మత పెద్దలు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.అనంతరం పీస్ కమిటీ సభ్యులు ఎస్సై వంశీధర్ ను ఘనంగా సన్మానించారు...

## తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై అశోక్ రెడ్డి

ఓదెల/పెద్దపల్లి మార్చి 14 (అక్షరం న్యూస్)



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గూడెం గ్రామ ప్రధాన రహదారిపై

తనిఖీ అదేవిధంగా డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు ఈ నేపథ్యంలో వాహనాల తనిఖీలు చేశారు. ప్రధాన కూడళ్ళతోపాటు, శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి వాహన ధ్రువీకరణ పత్రాలు , డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనదారులపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు.

## మద్యం షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ



ఓదెల/ పెద్దపల్లి మార్చి 14 (అక్షరం న్యూస్) గురువారం ఓదెల మండలంలోని పొత్కపల్లి మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ షాప్ లో ఉన్న మద్యం నిలువలను మరియు రిజిస్టర్ ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మద్యం షాపులలో ఎలాంటి కల్తీ మద్యం అమ్మిన బెల్ట్ షాపులకు ఇచ్చిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలాల్లో అక్రమంగా నడిపిస్తున్న బెల్ట్ షాపులు మరియు గుడుంబా, అక్రమ బెల్లం రవాణామద్యం నియమ నిబంధనలలో భాగంగా ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు.ఈ . ఎవరైనా అనాధికారికంగా బెల్లం, గుడుంబా, రవాణా చేసిన బెల్ట్ షాపులు నడిపిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.మద్యం షాపుల నిర్వాహకులు షాపులను ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు షాపులు నడుప వలనని,ఆర్ బి1,ఆర్ బి2 రిజిస్టర్లు సరుకుకు సంబంధించినవి ఎప్పటికప్పుడు వ్రాసి ఉంచవలనని ఆయన తెలిపారు.గుడుంబా స్థావరాలు,బెల్ట్ షాపులపై విస్తృతదాడులు చేయడం జరుగుతుందన్నారు. పూర్తిగా గ్రామాల్లో గుడుంబా నిర్మూలన చేయడం జరిగిందని, ఎక్కడైనా గుడుంబా తయారి,అమ్మకం లేదా సరఫరా జరిగినచో తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ బడులనిర్వహణ "అమ్మ "ఆదర్శ పాఠశాల కమిటీలకు

- విద్యార్థుల స్కూల్ యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించా
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల




భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.14/ అక్షరం న్యూస్‌బీ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. .వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ... మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.

### స్వశక్తి మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫారం కుట్టే బాధ్యత అప్పగిస్తాం జిల్లా కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని , అమ్మ పాఠశాల కమిటీలు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేస్తూ పనులు క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందించడం కోసం ఇప్పటికే కొలతలు తీసుకున్నామని, శ్వశక్తి మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫారం కుట్టే బాధ్యత అప్పగిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర టైలరింగ్ లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం ఏకరూప దుస్తుల కుట్టు పురోగతిని పరిశీలించాలని, ప్రతి విద్యార్థి సైజులను పక్కాగా తెలుసుకొని దానికి అనుగుణంగా ఏక రూప దుస్తులు కుట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం కల్పించవద్దని కలెక్టర్ అన్నారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ల పునరుద్ధరణ, బాలికలకు అదనపు టాయిలెట్ల నిర్మాణం, త్రాగు నీటి సౌకర్యం కల్పించడం, విద్యుత్ వంటి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ వెంకటేశ్వర చారి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన , సి.పి.ఓ. శ్రీనివాసరావు , మైనింగ్ అధికారి జై సింగ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఇందిరా , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కొరడా ఒకరోజు జీతం నిలిపివేయాలని డిఇ ఓ ఆదేశాలు





ఓదెల/ పెద్దపల్లి మార్చి 14 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో గురువారం జిల్లా విద్యాధికారి మాధవి ఆకస్మిక పర్యటన చేసి పలు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని వారిపై అగ్రహం వ్యక్తం చేశారు అదేవిధంగా ఒకరోజు జీతం నిలిపివేయాలని ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య ఆదేశాలు జారీ చేశారు స్థానిక వివరాలకు వెళ్తే మండలంలోని సిపిఎస్ పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఓదెలమండల పరిషత్ పాఠశాల ఎస్సీ కాలనీ ఓదెల మండల పరిషత్ పాఠశాల ఓదెల తారకరామ కాలనీమండల పరిషత్ పాఠశాల గోపారపల్లిమండల పరిషత్ కొలనూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కొందరు సరైన సమయానికి పాఠశాలకు రాకపోవడంతో డిఇఓ అగ్రహం వ్యక్తం చేశారు పాఠశాలలు చదువుతున్న విద్యార్థులు చదివే విధానాన్ని మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా సమయపాలన పాటించని ఉపాధ్యాయులకు అటెండెన్స్ రిజిస్టర్లు ఆబ్సెంట్ మార్క్ వేశారు అదేవిధంగా కొలనూరు మండల పరిషత్ పాఠశాలకు తాళమే తీయకపోవడం అగ్రహానికి లోనయ్యారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాధవి మాట్లాడుతూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని తప్పకుండా ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించి వారి విధులను నిర్వహించాలని లేనిపక్షంలో వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు ప్రతి పాఠశాలలో అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ నిర్వహించారు ప్రతిరోజు సమయపాలన పాటించాలని తెలియజేశారు

## నిరుద్యోగ యువకుల్లో సీఎం రేవంత్ రెడ్డి పై పెరుగుతున్న నమ్మకం

**సింగరేణి తో పాటు అనేక నోటిఫికేషన్లు**



జ్యోతి నగర్ మార్చ్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఉద్యోగ నియామకాలు వెంట వెంటనే చేపట్టడం గ్రూప్ వన్ నోటిఫికేషన్ జారీ చేయడం మెగా డీఎస్సీ కి ఏర్పాట్లు జరగడం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సింగరేణిలో అధికారుల నోటిఫికేషన్ రావడం నిరుద్యోగ యువకుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గత నాలుగు ఐదు ఏళ్లుగా సరైన ఉద్యోగం నోటిఫికేషన్లు లేక వచ్చిన వాటి ఎగ్జామ్స్ రాసిన ఫలితాలు రాకపోగా పేపర్ లీకేజీ లాంటి సమస్యలతో నిరుద్యోగులు నిరాశని స్పృహంలో మునిగిపోయారు. ఇలాంటి తరుణంలో వెంట వెంటనే నోటిఫికేషన్లు రావడం పెండింగ్ లో ఉన్న ఉద్యోగాలు ఇవ్వడం నిరుద్యోగులకు ఒక నమ్మకం కలుగుతుంది వారి జీవితాల పై వారికి ఒక భరోసా కలుగుతున్నట్టైంది హైదరాబాదులో నెలల తరబడి సంవత్సరాలు తరబడి కోచింగ్లు తీసుకొని లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అసలు ఉద్యోగాలు వస్తాయా రావా అని ఆందోళనలో ఉన్న తరుణంలో ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడటం తో నిరుద్యోగుల్లో వారి ముఖాల్లో సంతోషం కనిపిస్తోంది. 2018 తర్వాత సింగరేణిలో ఎగ్జిక్యూటివ్ నోటిఫికేషన్ రాలేదు 2020లో పూర్తి చేస్తాం అనుకున్న 27 పోస్టులను కరోనా కారణంగా కొంతకాలం 2022లో అనుకున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో జాప్యం జరిగినట్టు తెలుస్తోంది మార్చి 1న 277 పోస్టులకు నోటిఫికేషన్ వెలవడంతో అనేక మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటున్నారు కోచింగ్ సెంటర్లు వెతుక్కుంటున్నారు ఆన్లైన్లో కూడా కోచింగ్ సెంటర్ల కోసం ప్రయత్నిస్తున్నారు. సివిల్ మెకానికల్ మైనింగ్ ఆర్కిటెక్చర్ తదితర విభాగాల్లో సింగరేణి ఎగ్జిక్యూటివ్ పోస్టుల కోసం నిరుద్యోగులు పోటీ పడుతున్నారు పరీక్షలు పారదర్శకంగా జరగడం వెంటనే రిజల్ట్ ఇవ్వడం ఇంటర్వ్యూలు కూడా లేకుండా ఉద్యోగాలు ఇచ్చే సింగరేణిలో ఉద్యోగ రావడం అదృష్టంగా భావిస్తారు. మార్చి 18న దరఖాస్తుల గడువు ముగుస్తుంది. అయితే తాజాగా 327 ఉద్యోగాల మరో నోటిఫికేషన్ నిలబడింది డిప్లమా హోల్డర్లకు ఉపయోగపడే ఈ నోటిఫికేషన్ కోసం కూడా వేలాదిమంది ఎదురుచూస్తున్నారు. సివిల్స్ నోటిఫికేషన్ రావడంతో అనేకమంది ఉద్యోగులు అధికారులు పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారు కూడా మళ్లీ ప్రిపరేషన్ లో మునిగిపోయారు జూన్లో జరిగే ఈ పరీక్షల కోసం లాంగ్ లీవ్ పెట్టుకుని మరీ చదవడానికి హైదరాబాద్ తరలి వెళ్తున్నారు హైదరాబాదులోని అమీర్పేట అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రూమ్ ల అధ్దెలు పెరిగాయని తెలుస్తోంది. కోచింగ్ సెంటర్ల ఫీజులు కూడా పెంచినట్టు సమాచారం. హాస్టల్స్ కిటకిటలాడుతున్నాయి. డీఎస్సీ రాయడం కోసం పుస్తకాల వేటలో పడ్డారు విద్యార్థిని విద్యార్థులు కోచింగ్ సెంటర్లకు వెళ్ళలేని వారు ఈ పుస్తకాలపై ఆధారపడి ఇంట్లోనే చదువుకుంటున్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు విద్యార్థిని విద్యార్థులు టీచర్ ట్రైనింగ్ చేసినవారు ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని చదవడంలో నిమగ్నం అయిపోయారు రాష్ట్రంలోని ఏ ఇంట్లో చూసినా నిరుద్యోగులు ఉద్యోగం కోసం రాసే పరీక్షల కోసం సన్నాహాలు మునిగిపోయారు .

# గంభీరావుపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మార్చి 14 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయం అన్ని కులాల వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమని గంభీరావుపేట మండల అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బడుగు బలహీన వర్గాల వారికి వెనుకబడిన తరగతుల వారికి ఇది ఒక సువర్ణ అవకాశమని దీనిని అందరూ తప్పకుండా సదు వినియోగం చేసుకోవాలని వారు చెప్పారు. అలాగే ఎన్నో ఏళ్లుగా పేదవారి కలను ఒక్కొక్కటిగా ఎలక్షన్ల సమయంలో ఆరు గ్యారెంటీల పథకాలతో ముందుకు వస్తూ ఇంకా పేద వాళ్లకు అవసరం ఉన్న ఏదైతే నిజమైన పేదవారికి ఏ పథకం అందుతుందో అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన యొక్క నిర్ణయాన్ని అలాగే వారి యొక్క పూర్తి సమయాన్ని పేదల పక్షాన ఉంటూ వారి వారికి ఆర్థికంగానూ, సంపూర్ణ ఆరోగ్యపరంగాను ఎదగాలని అలాంటి ఆలోచనలను నాయకుడు అయినటువంటి రేవంత్ రెడ్డి కి ప్రజలు రుణపడి ఉంటారని గంభీరావుపేట మండల కేంద్రంలో అన్ని కుల సంఘాలతో ఈరోజు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అన్ని కుల సంఘాలఅధ్యక్షులతో పాలాభిషేకం చేసి అనంతరం టపాసులు కాల్చి ఆనందం వ్యక్తపరిచారు. ఇలాంటి నాయకుడు ఉన్నన్ని రోజులు పేద ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోవు కాలాల్లో కూడా తెలంగాణ రాష్ట్రానికి దేశంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి ప్రయత్నిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి కి గంభీరావుపేట కాంగ్రెస్ మండల పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి హమీద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి,గంరావుపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాపా గారి రాజా గౌడ్, స్థానిక సర్పంచ్ కటకం శ్రీధర్,ఎంపిటిసి పరశు రాములు,కొత్తపల్లి మాజీ సర్పంచ్ రాజా నర్సింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి,లచ్చయ్య, రాజిరెడ్డి,ఓరుగంటి నర్సింలు,మెడ భాస్కర్,ఎర్ర నరసయ్య,ఉస్ ఫ్రతుల్లా ,పంతం సురేష్,అజ్మీరా భాస్కర్ నాయక్,లచ్చయ్య,కోట భూమయ్య వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి 14 :

మండలంలో ని బానాజీ పేట గ్రామానికి చెందిన సీనియర్ ఒగ్గు కళాకారుడు నకీర్త సోమయ్య మృతిగా ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఒగ్గు, బీర్ల సంక్షేమ సంఘం తరుపున ఆకుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చౌదరిపల్లి కుమారస్వామి, కోశాధికారి జుకంటి రాజు, ప్రచార కార్యదర్శి తుప్పతి వీరాస్వామి మండల అధ్యక్షులు కల్లేపల్లి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దూరు యాదగిరి, గొరిగే బీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి లో బి.ఎల్.ఓ.సూపర్వైజర్లతో సమీక్షా



జ్యోతి నగర్ మార్చ్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలోని బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో ఎన్.టి.పి.సి. మిలీనియం హాల్ లో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఇట్టి సమీక్షా సమావేశంలో ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులు, ఫామ్ పెండెన్సీ, షిఫ్టింగ్, బి.ఎల్. ఓ ల ఇంటి–ఇంటి సర్వే నూతన ఓటర్ కార్డుల పంపిణి, తదితర అంశాలపై చర్చించారు. ఇట్టి కార్యక్రమములో రామగుండం మునిసిపల్ కమిషనర్ సి. హెచ్. శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎదులపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయులు మోహన్ లాల్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ....

- **వందకు వంద రిజల్ట్ సాదించాలి...**
- **ప్రభుత్వ పాఠశాలన్నీ ప్రవేట్ పాఠశాలకు ఆదర్శం కావాలి...**
- **ఎదులపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయులు మోహన్ లాల్ మరిన్నీ సేవలు అందించాలి..**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మార్చి 14(అక్షరం న్యూస్) కొత్త గూడ మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలైలన ఎదులపల్లి హైస్కూల్లో ఈ రోజు ఎదులపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయులు మోహన్ లాల్ ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎంఈవో శ్రీ దేవి మాట్లాడుతూ ఎదులపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయులు మోహన్ లాల్ ఆధ్వర్యంలో మీకు ఉపాధ్యాయుల తరపున అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పరీక్షలు రాసి 10/10 మార్కులు, వంద శాతం రిజల్ట్ సాధించి మీ పాఠశాలకు, ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు పేరు ప్రాఖ్యతలు తెచ్చుకోవాలని అలాగే మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా ఉత్తమ సేవ కు జిల్లా నుండి నలుగురికి దక్కిన గౌరవం



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి. 14/ అక్షరం న్యూస్బీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా ఉత్తమ సేవలకు గుర్తింపునిచ్చారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆ శాఖ మంత్రి సీతక్క, వివిధ శాఖల అధికారులు వారిని సన్మానించారు. జిల్లాకు చెందిన జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, అశ్వారావుపేట సీడిపిఓ చంద్రకాని రోజారాణి, కొత్తగూడెం సూపర్ వైజర్ కాగితపు రమాదేవి, అంగన్వాడి టీచర్ ప్రమీలకు ఉత్తమ పురస్కారాలు అందజేశారు. మంత్రి సీతక్కతో పాటు శిశు సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ ,డైరెక్టర్ క్రాంతి వెస్లీ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం




జ్యోతి నగర్ మార్చ్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులచే తహసిల్దార్ రామగుండము కార్యాలయములో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, బి.ఎల్. ఓ ల ఇంటి–ఇంటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణి ఇట్టి అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు. ఇట్టి కార్యక్రమములో రామగుండం మున్సిపల్ కమిషనర్ సి. హెచ్.శ్రీకాంత్, డిప్యూటీ తహసిల్దార్లు ఎం. తిరుపతి, ఎన్. విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ...



ఖమ్మం /తల్లాడ మార్చి 14 (అక్షరంన్యూస్)

కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామానికి చెందిన రైతు గుగులోతు దేశ్య (55) అప్పుల బాధ తో మనస్థాపం చెంది ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడు దేశ్యా కుటుంబ సభ్యులను గ్రామస్థులతో కలిసి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. పెద్దకర్మ కార్యక్రమానికి తమవంతు సహాయంగా 50 కేజీల బియ్యం ను కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న సహాయ కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇన్చార్జి బాలు నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భర్త గుగులోత్ భగవాన్ లాల్,మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ శ్రీను, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్ నాయక్, నాయకులు జర్పల లాలు,గుగులోత్ బాబులాల్, బానోత్ వెంకట్రామ్,బానోత్ రమేష్,గుగులోత్ శివ,అంగోత్ కుమార్, ఇస్లావత్ కృష్ణ, గుగులోత్ సాయికుమార్ ,బానోత్ ప్రేమ్,బానోత్ ఉదయ్, అంగోత్ నివాస్,జర్పుల హేమంత్,గ్రామస్థులు వాంకుడోత్ హీరాలాల్,వాంకుడోత్ కృష్ణ,భూక్యా భావుసింగ్, అంగోత్ శివలాల్,భూక్యా బిచ్చు తదితరులు పాల్గొన్నారు..

## క్రమశిక్షణ పాటిస్తే విద్యార్థులకు విజయం తథ్యం...



ఖమ్మం/ తల్లాడ మార్చి 14( అక్షరంన్యూస్)

గురువారం జడ్పిహెచ్ఎస్ ఏన్కూరులో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏన్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రవి మాట్లాడుతూ చిన్నప్పటి నుండే చక్కగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన ప్రతి ఒక్కరు వారి వారి జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మంచి విజయాలను సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలు వివిధ రంగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవరావు, రాధ, శ్రీధర్, కస్తూరి, విజయలక్ష్మి, పుల్లయ్య, సుజాత, శంకర్రావు, చంద్ర ప్రకాష్, వర్జిన్య, భీమ్ సింగ్, రాంబాబు ,బి.వి ,ఇక్బాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి14/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోప్రాథమిక పాఠశాల చిన్న తాండ్రపాడు ఎస్సీ కాలనీ నందు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా చందు, ఎంఈఓ గా చంటి, డీఈవోగా దీవెనరాజు, కలెక్టర్గా ప్రణతి తమ విధులు నిర్వర్తించి ఈ స్వయం పరిపాలన దినోత్సవం చాలా ఘనంగా జరుపుకున్నాము. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్ కన్నా స్వాతి మరియు బీచేంద్రలు పాల్గొన్నారు.

## అపోహాలు వీడండి..నేత్రదానంకు ముందుకు రండి..!

- **సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి**
- **నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 14/అక్షరం న్యూస్:**

అపోహాలు వీడి, నేత్ర, అవయవ దానం చేయడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి పిలుపునిచ్చారు. గోదావరిఖని విజయ్ నగర్ కు చెందిన గుండేటి యశోద(61) అనే వృద్ధురాలు, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందింది. మృతురాలు యశోద నేత్రాలను మ్ ఆమె భర్త నారాయణ, కొడుకులు, కోడళ్లు నాగరాజు–శైలజ, కృష్ణ–సౌజన్య, క్రాంతికుమార్–లక్ష్మి దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం విజయ్ నగర్ లో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ దానంపై సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి రాజమౌళి, ప్రతినిధులు కే.ఎస్.వాసు, బొళ్ళ చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. నేత్రదాతకు రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందిస్తూ అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్రదాత యశోద ను స్మరిస్తూ కళాకారులు పాడిన పాటలకు కుటుంబ సభ్యులు, స్థానికులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ధరణి స్వరూప, నాయకుడు బొల్లేన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు దొంగిలించలేనిది విద్య ఎంత చదివితే

# అంతా ప్రయోజకులవుతారు





ఓదెల/ పెద్దపల్లి మార్చి 14 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి కవటి రాజు యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్ని రోజులు ఒకే పాఠశాలలో చదువుకొని ఒకే విద్య గురువులు చెప్పినా విద్యను నేర్చుకొని ఎన్నో ఆటలాడుకొని ఎన్నో అనుభవాలు పంచుకొని పదో తరగతి పూర్తి చేసుకుని వెళుతున్న విద్యార్థులను స్మరించుకుంటూ వారు పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను విద్యా గురువులు నేర్పిన బోధనలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు పదవ తరగతి పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా

పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి కాలేజీ వైపుకు పరుగులు తీసేందుకు ప్రయత్నం చేస్తున్న వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తోటి ఉపాధ్యాయులు తెలియజేశారు

ఈ నేపథ్యంలో ఇదే పాఠశాలలో విద్య గురువులు పదవి విరమణ కాబోతున్న ఉపాధ్యాయులు .సులోచన మరియు ప్రకాష్ రెడ్డి లకు ఘనంగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మరియు కావటి రాజు యాదవ్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు శాలువులతో సన్మానం చేశారు అదేవిధంగా ఇదే పాఠశాలలో విద్య గురువులుగాపనిచేస్తూ బదిలీపై వెళ్లిన వెంకటస్వామి రహీమును ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కావటి రాజు యాదవ్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్ పెన్ను పెన్సిల్ అందించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్య అనేది తరగని దొంగిలించని వస్తువుని అది ఎంత చదివినా ఇంకా ఎంతోకొంత మిగిలే ఉంటుందని ప్రపంచంలో దొంగలించలేనిది ఉన్నదంటే అది కేవలం విద్యనని ఆ విద్య లేకపోతే అంతా శూన్యమైన అని అన్నారు అదేవిధంగా తల్లిదండ్రులు మీకు జన్మనిచ్చే మంచి గుణగణాలను అందిస్తే విద్యా గురువులు మిమ్మల్ని విద్యావంతులను చేసి ప్రపంచానికి పరిచయం చేస్తారని అన్నారు పట్టుదలతో సాధించలేనిది ఏది ఉండదని ప్రతి యువత ప్రతి విద్యార్థిని విద్యార్థులు తెలుసుకొని మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అదేవిధంగా ఉపాధ్యాయులు తమ పిల్లలకంటే తాము చెప్పిన విద్యార్థిని విద్యార్థులు ప్రయోజకులు అయితే ఎంతో సంతోషం వ్యక్తం చేస్తారని తప్పకుండా విద్యతో పాటు క్రీడలు కూడా ప్రతి విద్యార్థిని విద్యార్థికి అవసరమని అన్నారు పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ పట్టుదలతో ముందుకెళ్లి ఆశయ సాధన కోసం కష్టపడి పదికి పది మార్కులు తెచ్చుకొని టాప్ లిస్టులో నిలవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రవికుల రఘురామ ట్రైలర్ విడుదల




మార్చి 14 (అక్షరం న్యూస్)

పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'.చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో.. సినిమా నిర్మాణం పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మిస్తున్నారు. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్సిక జంటగా నటిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు విడుదలైన 'చందమామే', 'ప్రాణాలే' సాంగ్స్ శ్రోతలని అలరించగా.. తాజాగా మేకర్స్ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విలక్షణ నటుడు విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదల చేశారు.ట్రైలర్ విడుదల అనంతరం విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. మార్చి 15న విడుదల కాబోతున్న ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. అలాగే ఈ సినిమాకు వర్క్ చేసిన నటీనటులు, సాంకేతికనిపుణులందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. చిత్ర విడుదల సందర్భంగా మూవీ యూనిట్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకనిర్మాతలు మాట్లాడుతూ.. ట్రైలర్ విడుదల చేసిన విలక్షణ నటుడు విజయ్ సేతుపతికి మా టీమ్ తరపున ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్‌తో ఈ సినిమా రేంజే మారిపోయింది. ట్రైలర్ ఆయనకు నచ్చినందుకు సంతోషంగా ఉంది. ట్రైలరే కాదు.. సినిమా కూడా చాలా బాగా వచ్చింది. ముఖ్యంగా సంగీత దర్శకుడు సుకుమార్ పమ్మి ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. సినిమా విడుదల తర్వాత ఒక మంచి సినిమా తీశామని మాకు, చూశామని ప్రేక్షకులకు అనిపించేలా.. ఈ సినిమా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.

## ఇలాంటి సినిమా ఎప్పుడూ రాలే

**గామిపై విశ్వక్‌సేన్ వ్యాఖ్య**




మార్చి 14 (అక్షరం న్యూస్)

విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'గామి' ద్వారా విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయమయ్యారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా తిరుపతి వెళ్లిన విశ్వక్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చాలా రిస్క్ చేసి 'గామి' తీశాం. ఇది కమర్షియల్‌గా హిట్ అయినందుకు చాలా ఆనందంగా ఉంది. మేం ఆరేళ్లు కష్టపడి తీసిన సినిమా ఇది. మా సినిమా నలుగురు పెద్ద మనుషులు చూసి.. మాట్లాడితే బాగుంటుంది. ఇది మన తెలుగు సినిమా. ఇలాంటి చిత్రం ఇప్పటి వరకు రాలేదని గర్వంగా చెబుతాను. మరో 20 ఏళ్ల తర్వాత తెలుగులో ఇలాంటి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పొచ్చు. నేను ఓవర్ కాన్ఫిడెన్స్‌తో చెబుతోన్న మాటలు కావు. సినిమా రిలీజైన నాలుగు రోజులకు చెబుతున్నానంటే నాకెంత నమ్మకముందో అర్థం చేసుకోవాలి. కొందరు కావాలనే నెగెటివ్ రివ్యూ ఇస్తున్నారు. ఇదంతా ఎవరు చేస్తున్నారో తెలియదు. వారి గురించి పట్టించుకునేంత సమయం నాకు లేదు' అన్నారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు విశ్వక్ ధన్యవాదాలు చెప్పారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' లో నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో ఇది రానుంది. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, వినోదం నిండిన కథతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో ఆయన పూర్తి మాస్ గెటప్‌లో కనిపించనున్నారు. నేహాశెట్టి హీరోయిన్‌గా అలరించనున్నారు. ఇప్పటికే పాటలకు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఏఎం రత్నం శుభాకాంక్షలు



మార్చి 14 (అక్షరం న్యూస్)

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్‌లో సంచలన విజయాన్ని నమోదు చేసిన 'ఖుషి' చిత్రాన్ని నిర్మించిన నిర్మాత ఏఎమ్ రత్నం.. తాజాగా సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రజా సేవయే ధ్యేయంగా సిద్దాంత పరమైన ఆశయాలతో, ధృఢసంకల్పంతో నిర్మించిన జనసేన పార్టీ దశాబ్ద కాలం పూర్తి చేసుకొని, పదకొండవ సంవత్సరంలోకి ప్రవేశించిన తరునాణ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ప్రజా సేవయే ధ్యేయంగా సిద్దాంతపరమైన ఆశయాలతో, ధృఢసంకల్పంతో నిర్మించిన జనసేన పార్టీ దశాబ్ద కాలం పూర్తి చేసుకుని, పదకొండవ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజా సేవ మార్గంలో ఆయన ప్రయాణం దిగ్విజయంగా ముందుకు సాగాలని, ప్రజలకు మేలు జరగాలని, ఆయన కోరిక నెరవేరాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా జనసైనికులకు, వీర మహిళలకు శుభాకాంక్షలు..' అని ఏఎం రత్నం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఓ పిక్‌ని కూడా పోస్ట్ చేశారు. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఏఎం రత్నం 'హరిహర వీరమల్లు' అనే చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ దర్శకుడు. ఈ సినిమా దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తయినట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీగా ఉండటంతో.. ఈ సినిమా షూటింగ్‌కు బ్రేక్ పడింది.

# మమితా బైజు నటన అద్భుతం



**ప్రమలు హీరోయిన్‌కు రాజమౌళి కితాబు**

మార్చి 14 (అక్షరం న్యూస్)

'గిరిజ (గీతాంజలి ఫేమ్), సాయి పల్లవి (ఫిదా ఫేమ్) ఎలా అయితే మ్యాజిక్ క్రియేట్ చేశారో మమితా బైజు అలా చేసింది. ఎంతో చలాకీగా నటించింది'.. 'ప్రేమలు' సక్సెస్ మీట్‌లో యంగ్ హీరోయిన్‌కు డైరెక్టర్ రాజమౌళి ఇచ్చిన ప్రశంస ఇది. అగ్ర దర్శకుడు ఇలా అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపై పడింది. మలయాళంలో విజయవంతమైన 'ప్రేమలు' సినిమాని అదే పేరుతో రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో విడుదల చేశారు. కంటెంట్ బాగుంటే ఏ భాషలో తెరకెక్కిన చిత్రాన్నైనా తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనేది ఈ సినిమాతో మరోసారి రుజువైంది. నటీనటులు, దర్శకుడు.. అందరూ ఇక్కడి వారికి కొత్తే. కానీ, వారి ప్రతిభ కట్టిపడేసింది. ముఖ్యంగా మమిత అందం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎంఎ÷-లాయ్ రీనూ పాత్రలో ఒదిగిపోయి ఎంతోమందికి అభిమాన నటిగా మారింది. దీంతో, సామాజిక మాధ్యమం ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్)లో.. ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్, 'ప్రేమలు'లోని పాటలు, ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. 'న్యూ క్రష్', 'క్యూట్' అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. నేరుగా తెలుగులో నటించకపోయినా డబ్బింగ్ చిత్రంతో ఇంతటి క్రేజ్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ అందాల భామకు కోలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సరసన ఆమె నటించిన 'రెబల్' మార్చి 22న విడుదల కానుంది. విష్ణు విశాల్ హీరోగా తెరకెక్కనున్న ఓ చిత్రంలో మమిత హీరోయిన్‌గా ఫిక్స్ అయిందని సమాచారం. ఈ బ్యూటీకి 'ప్రేమలు' 16వ సినిమా. మిగిలిన చిత్రాలన్నింటిలో సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్లే చేసింది. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం 'సర్వోపరి పలక్కరన్' (2017). ఆమె నటించిన 'హనీ బీ 2: సెలబ్రేషన్స్' అదే ఏడాది విడుదలైంది. 'డాకినీ', 'స్కూల్ డైరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా' వంటి విభిన్నతరహా కథల్లో భాగమైంది. 'ఖోఖో' (2021) సినిమాలో ఖోఖో గేమ్ టీమ్ కెప్టెన్‌గా వైవిధ్యం ప్రదర్శించి, ఉత్తమ సహాయ నటిగా 'కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు' అందుకుంది. గతేడాది 'ప్రణయ విలాసం', 'రామచంద్ర బాక్ అండ్ కో' సినిమాలతో మలయాళ ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలంటే ఇష్టమని, తాను చూసిన తొలి తెలుగు చిత్రం 'మగధీర' అని మమిత ఓ సందర్భంలో తెలిపింది. ఆ చిత్రాన్ని, 'ఈగ'ను ఎన్నోసార్లు చూశానని చెప్పింది. అల్లు అర్జున్ అభిమానినని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తన మనసులో మాట బయటపెట్టింది. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమిత ప్రస్తుతం.. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. పాఠశాల రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చరుగ్గా ఉండేది. కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. అలా ఓసారి స్కూల్‌లో ఇచ్చిన ప్రదర్శనకు సంబంధించిన ఫొటో ఆమెకు 'సర్వోపరి..'లో అవకాశం తెచ్చిపెట్టింది. అలా నటనపై ఆసక్తి లేకుండానే తెరంగేట్రం చేసింది. అప్పుడు తొమ్మిదో తరగతి చదువుతుంది. ఆమె తండ్రి బైజు.. వైద్యుడు. తనలాగే కుమార్తెనూ డాక్టర్‌ని చేయాలనుకున్నారాయన. కానీ, మమితకు అది ఇష్టం లేదట. సినీ రంగంలోనే రాణిస్తానంటోంది.

## వివోఏలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతి



**కరీంనగర్/సైదాపూర్,మార్చి14(అక్షరం న్యూస్):**తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామైక్య సంఘాల్లో పనిచేస్తున్న విఓఏ(విలేజ్ ఆర్గనైజేషన్ సహాయకులు)లకు కనీస వేతనం నెలకు 26 వేల వేతనం ఇవ్వాలని గురువారం మంలంలోని వివోఏ లు తెలంగాణ బిసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం లో గ్రేడింగ్ విధానం తీసి వేయాలని,అర్హులైన వివోఏ లకు ప్రమోషన్స్ ఇవ్వాలని,వేతనం నేరుగా వి వో ఏ ల ఖాతాల్లో వేయాలని,పనుల్లో టార్గెట్లు తీసివేయాలి,హెల్త్,ఈపిఎఫ్,ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ తదితర సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.వివోఏలు గ్రామాల్లో స్వశక్తి సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వ పథకాలు,రుణాలు,రికవరీ తదితర పనులు చేస్తున్నామని మంత్రికి తెలిపారు.ఇక్కడ మండల వివోఏ ల అధ్యక్షురాలు సరిత,రజిత,మమత,శ్రీలత,కనుకలక్ష్మి,వాణిశ్రీ,రమ,రజిత,రెనుశ్రీ,రజిత తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్‌యస్ నాయకుడు ఆఫ్సర్



**మద్నూర్ /మార్చ్ 14(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** డోంగ్లీ మండలం ఏనుబురా గ్రామ బి. ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకుడు ఆఫ్సర్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని యునస్ పటేల్ తెలిపారు. గురువారం రోజున జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ఆఫ్సర్ కు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహిరాబాద్ అభ్యర్థికి భారీ మెజారిటీ తో గెల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎనబురా కాంగ్రెస్ పార్టీ నాయకుడు యునస్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నటువంటి 6 గ్యారంటీల హామీలు అమలు పర్చి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న విధానం తో పాటు జుక్కల్ ఎమ్మెల్యే కాంత రావు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఆకర్షతులై స్వయంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిమాణం అని తెలియజేశారు. ఎనబురా గ్రామం పూర్తి స్థాయిగా కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఏర్పడుతుందని తెలిపారు. గ్రామ స్థానిక నాయకులు కలిసి మెలిసి ఐక్యంతో గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు, రాజు పటేల్, యునస్ పటేల్, సమీ పటేల్ తదితరులు ఉన్నారు.

## సైడ్ కాలువ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ..



**వరంగల్ జిల్లా /సంగెం /మార్చి 14/అక్షరం న్యూస్:** సంగెం మండల కేంద్రంలోమండల ప్రజా పరిషత్ 4 లక్షలు నిధులతో బిట్ల సత్యనారాయణ రైస్ మిల్ నుండి బెలంకొండ రామస్వామి హౌస్ వరకు సైడ్ కాలువ నిర్మాణపు పనులను ఎంపీపీ కందకట్ల కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి మాట్లాడుతూ.. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టిపల్లి మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పులి విరస్వామి,సంగెం మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు నరహరి,, మెట్టిపల్లి రమేష్,ఎక్స్ సర్పంచ్ గుండేటి బాబు, ఆగపాటి , రాజు,కోడూరిసదయ్య కక్కెర్ల శరత్ , బిట్ల సత్యనారాయణ, పులి సాంబయ్య, మునుకుంట్ల మోహన్, మునుకుంట్ల చంద్రశేఖర్, నూర వీరస్వామి,మెట్టిపల్లి భాస్కర్,గుండేటి రాజేష్, గుండేటి రాజు, ఇప్పకాయల మనోహర్ , గంగాధర్ , కోడూరిసంపత్ ,నాళ్లం శేఖర్ , గుండేటి పవన్ సాయి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్నూర్ గ్రామ పంచాయతీ తైబజార్ వేలం పాట నిర్వహణ



**మద్నూర్ /మార్చ్ 14(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ వేలం పాట నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి సందీప్ తెలిపారు. గురువారం రోజున గ్రామ పంచాయతీ భవనం లో వేలం పాటకు గ్రామ పంచాయతీ ప్రత్యక అధికారి డాక్టర్ విజయ్ బండివార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వేలం పాటలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్న ఇద్దరి మధ్యలో హెూరా హెూరిగా వేలం పాట నిర్వహించడం జరిగింది. గ్రామానికి చెందిన హన్మాండ్లు అవార్వార్ 13,11,000(పదమూడు వేల పదకొండు ) వేల రూపాయలకు వేలం పాట దక్కించుకోవడం విశేషం . గతంలో 10 లక్షల 20 వేలకు పలికింది. ఇద్దరి మధ్యలో తైబజార్ పోటీ ఉండటం తో ఈ వేలం పాటలో గ్రామ పంచాయతికి 2 లక్షల 90 వేలు అధికంగా పలికారు. వేలం పాట డబ్బులు గ్రామ అభివృద్ధి కొరకు ఖర్చు చేయడం జరుగుతుంది. వేలం పాటలో పోటా పోటీగా పాల్గొని గ్రామ పంచాయతీ లాభర్జనలు చేసిన హన్మాండ్లు అవర్వార్, పాకాల్వార్ శివలింగ్ కు గ్రామ పంచాయతీ ప్రత్యక అధికారి సన్మానం చేసి అభినందించడం జరిగింది.

# తబిత ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**జ్యోతి నగర్ మార్చ్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పట్టణంలోని తబిత ఆశ్రమంలో రామగుండం ఎమ్మెల్యే పి.ఆర్.ఓ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అష్రఫ్ ఖాన్ ఆధ్వర్యంలో శ్రీమతి శ్రీ మనాలి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం తబిత అనాధ పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులపై ఉన్న అభిమానాన్ని అశ్రఫ్ ఖాన్ చాటుకున్నారు. కేక్ కట్ చేసి పేదవారికి పిల్లలకు పంపిణీ చేశారు. అలాగే ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరిన్ని జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలందరికీ అందాలని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కలలు నిజమవుతాయని అష్రఫ్ అన్నారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్క పోతుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేయడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ మాట్లాడుతూ, నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి తన భావిస్తూ మను పెడుతున్నాడు లేని విధంగా ఏ నాయకుడు చేయని విధంగా అభివృద్ధి జ్ఞానం చేస్తూ నిరంతరం శ్రమిస్తూ నిధులను రాబడుతూ రామగుండం నియోజకవర్గం నిలబెట్టాలని అకుంఠిత దీక్ష చేపట్టిన రాజ్ ఠాకూర్ దంపతులు మరియు కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ఎల్లవేళలా ఉండాలని చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో 20 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరి శెట్టి సతీష్, గారు 21వ డివిజన్ కార్పొరేటర్ సలీం బేక్, మాజీ కార్పొరేటర్ నస్రిన్ మహమ్మద్ కార్పొరేషన్ వాయిస్ ప్రెసిడెండ్ రషీద్, కార్పొరేషన్ జెనరల్ సెక్రెటరీ రాజ మొగలి, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ యాసీన్, మైనారిటీ నాయకులు గౌస్ బాబా, నాయకులు బాల్వన్ సింగ్, 22 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డీనేటర్,కిరణ్ గౌడ్,14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూర్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ 21డివిజన్ నాయకులు ఇసుఫ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇఫ్టేకర్ గారు తాజ్, అంతర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ కుమార్ గౌడ్,బీసీ సెల్ రామగుండం పట్టణ అధ్యక్షులు సాదు రమేష్ పటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ అలీ, గౌస్ బాబా అసిఫ్, మొకిద్, ఇమ్రాన్, జనసేన ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీ అంతర్గం నాయకులు నాగరాజ్, సంతు గౌర్రె రమేష్, మహిళా నాయకురాలు అనిత చావుదారి, లాయకత్ అలీ,రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసంపల్లికి అడ్వకేట్‌ల మద్దతు !

**- పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్న అసంపల్లికి పెరుగుతున్న జనాధారణ.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 14/అక్షరం న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త,మైత్రి రిసార్ట్స్అధినేత ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని గోదావరిఖని కి చెందిన పలువురు న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

పెద్దపెల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాస్ గురువారం నాడు పలువురు న్యాయవాదులను కలుసుకొని తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.ఇందుకుసానుకూలం గా స్పందించిన పలువురు న్యాయవాదులు ఆసంపల్లి శ్రీనివాస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్థానికుడు ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని , ఆయన గెలుపు కోసం న్యాయవాదులం అందరం కృషి చేస్తామని తెలిపారు.గోదావరిఖనిలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాది ఆసంపల్లి రవి నేతృత్వంలో పలువురు న్యాయవాదులను ఆసంపల్లి శ్రీనివాస్ కలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా కార్యకర్తలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్న వాసంపల్లి శ్రీనివాస్ కు ఇప్పటికే జనాధారణ పెరిగింది. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించినట్లయితే తప్పకుండా గెలిపించుకుంటామని ఆ సామాజిక వర్గం చెందిన ప్రముఖులు వివిధ ప్రాంతాల నుంచి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి అనేకమంది మద్దతు అందిస్తూ సమావేశాలను ఇప్పటికే ఎన్నిసార్లు నిర్వహించారు స్థానికుడు రియాల్టర్ వ్యాపారవేత్త ఆసంపల్లి శ్రీనివాస్ కు అధిష్టానం పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించినట్లయితే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో ప్రజల ఆయనకు మద్దతు ఇస్తున్నారు ఇందులో భాగంగా లాయర్లు కూడా ఆయనకు మద్దతు తెలుస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కేంద్ర కమిటీ సభ్యులు శ్రీమతి శైలజ,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గోశిక ప్రకాష్, మహిళా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షురాలు శ్రీమతి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి శ్రీలత,మాదిగ లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి పెరుక మనోహర్,నేతకాని లాయర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎండి ఉమర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరుగురాల సంతోష్ ,మార్కాపూర్ తిలక్, పల్లవి,రజిత,శోభ,ప్రవల్లిక,భాగ్య,రమ్య, శ్రీకాంత్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన న్యాయవాదులకు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజక వర్గంలోని ఎలాంటి సమస్యలున్న పరిష్కారం కోసం కృషి చేస్తా..



**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.**

**కరీంనగర్,సైదాపూర్ మార్చి14(అక్షరం న్యూస్):**నియోజక వర్గంలోని ఎలాంటి సమస్యలున్న పరిష్కారం కోసం కృషి చేస్తానీ బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం అన్నారు.మండలంలోని వెంకేపల్లి పాఠశాలలో మండలంలోని వివిధ గ్రామాల్లో 18 పనులకు 75 లక్షల విలువైన కిచెన్ షెడ్లు ,టాయిలెట్ల నిర్మాణం,ఓపెన్ జిమ్ ల తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఈ నియోజకవర్గం ప్రత్యేక ప్రాధాన్యత తో పనులు అన్ని పూర్తి చేస్తున్నామని, మీ అందరి ఆశీర్వచనం తో ఎమ్మెల్యే గా గెలిచాననీ, పార్టీ లో సీనియర్ కావడం వల్ల మంత్రి ని అయ్యానని, రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నాకు చెప్పవచ్చునీ, పార్టీ సీనియర్ ఎంతగా బిజీ గా ఉన్న నియోజకవర్గ సమస్యల పై ఏమి ఉన్న తనకు చెప్పవచ్చునీ అన్నారు. హుస్నాబాద్ లో ఉన్న సిద్దిపేట మండలాలకు నేను ఎమ్మెల్యేనే ఐనా కలెక్టర్ ఎమ్మెల్యే గా ఉండి పనులు చేపించాలని చెప్పానని, కరీంనగర్ లో ఉన్న మండలాల విషయంలో కూడా కలెక్టర్ పనులు చేపించాలని, వేసవి కాలం లో నీటి ఎద్దడి లేకుండా చేస్తామని, కాంగ్రెస్ రాగానే వర్షాలు రాకుండా కరువు కు కారణం కాంగ్రెస్ కాదనీ, సెప్టెంబర్ లో కాంగ్రెస్ అధికారంలో లేదనీ, నీళ్ల సమస్య ఊర్లలో రావద్దనీ వాళ్ళ ఏమి అడిగిన చేయండినీ ఒక్క బిందె పట్టుకొని బయటకు వచ్చే సమస్య రావద్దనీ అన్నారు. నీళ్ల సమస్య రాకుండా నియోజకవర్గానికి 3.5 కోట్లు తీసుకొచ్చామని, నేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుండి పాఠశాలల సమస్యలు తెలుసనీ, కిచెన్ ,టాయిలెట్స్ పూర్తి చేయాలనీ, హుస్నాబాద్ లో ఉన్న ఏ పాఠశాల కి ఏం కావాలన్న పరిష్కరిస్తనని, విద్యా కు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనీ, సాగు నీరు సమస్యను కూడా పరిష్కరిష్కరిస్తామని, వాటర్ ప్యూర్ ఫైడ్ ప్లాంట్ పెడతామని, ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్స్ పూర్తి కావాలనీ,సిఎస్ఆర్ ఫండ్స్,బలవికాస వారితో కూడా మాట్లాడానని, మీరు ఏ నియోజకవర్గం పోయిన మీ గౌరవం పెంచుతానని,ఎక్కడున్నా మీ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అని చెబుతారనీ, విద్యార్థి నాయకుడు నుండి కష్టపడుతున్నానని, ఆసుపత్రి నుండి హైదరాబాద్ లో మనిషిని పెట్టినాని, వాళ్ళు ఎలాంటి ఆసుపత్రి ప్రాబ్లమ్స్ ఉన్న సాల్వ్ చేస్తారనీ, గత ప్రభుత్వం లాగా కేంద్రంతో కోట్లాడే వాళ్ళం కాదనీ,వాళ్ల దగ్గర నిధులు తీసుకొస్తామని, ఫెడరల్ సిస్టంలో రాష్ట్రంలో కేంద్రం సహకరించాల్సిందేనని, ప్రజా సమస్యలపై కిందికి దిగి మీ సమస్యలు పరిష్కరిస్తానని, విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల మరమత్తులు పూర్తి చేయాలనీ, ఆర్టీసి లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని,ఇందిరమ్మ ఇళ్లు,500 కే గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని, నిన్న ఒక నేత ఆల్రెడీ ఉన్న కులాల కార్పోరేషన్ ల కోసం ధర్నా చేశారని,ముందు ఆయన తెలుసుకోవాలనీ,ఎక్కడెక్కడ బస్సులు లేవో అక్కడ సమస్య పరిష్కరిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఇక్కడ కలెక్టర్ పమేలా సత్పతి,ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, తహశీల్దారు మంజుల, ఎంపీటీసీలు సంతోష్,ఓదెలు,మల్లేష్,చైతన్య కొండల్ రెడ్డి,అరుణ మల్లయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంత సుధాకర్,మాజీ జడ్పిటిసి గుండారపు శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జడ్పీ బాలుర పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు




**పెద్దపల్లి టౌన్ మార్చి 14 అక్షరం న్యూస్:** పెద్దపెల్లి పట్టణ ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం 14వ తేదీ సాయంత్రం పాఠశాల ఆవరణలో నిర్వహించారు ఈ సమావేశంలో పాఠశాల నుండి బదిలీ అయినా ఉపాధ్యాయు లను సన్మానించారు అదేవిధంగా రాబోయే పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు స్థానిక ఎంఈఓ సురేంద్ర కుమార్ విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకర్షించింది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో దుకాణ సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా ?2 కోట్ల10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన 15 దుకాణ భవన సముదాయాలను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ, అధికారులు, సిబ్బంది, పెద్దపల్లి ఏసిపి, జెడ్పీటిసి బండారు రాంమూర్తి , పట్టణ కౌన్సిలర్ నుగిళ్ళ మల్లయ్య, సయ్యద్ మస్రత్, భూతగడ్డ సంపత్, సందవెని రాజేందర్, తాండూరు శ్రీమాన్, ముడుసు సాంబీ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నేతేట్ల కుమార్, ఈర్ల స్వరూప, బొడ్డుపల్లి శ్రీనివాస్, గంట రమేష్, కలవేన మహేందర్, ఆంజనేయ రావు, కదర్ల శ్రీనివాస్, గుండేటి ఐలయ్య, సురేష్ గౌడ్, ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మార్చి 14 అక్షరం న్యూస్:** మండలంలోని మంగలవారిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్బడి ఇంద్రారెడ్డీ నాన్న సోమిరెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబసభ్యులని ఓదార్చిన నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ల పెల్లి రవిందర్ రావు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బిక్కి లింగమ్మ మురళి, మూడు ఫుల్సింగ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షం రెడ్డి, బొమ్మగాని నవీన్,లాల్ సాహెబ్, కృష్ణ, రాజు, బుధరావుపేట కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్ సీనియర్ నాయకులు గిరాగాని నర్సయ్య,పుల్యానాయక్, కోడి శ్రీను, ఖాదర్ పాషా,బండి ప్రభాకర్, శుక్రుమియా, బత్తిని శ్రీను సింగు శ్రీను , కృష్ణ,కిషన్ నాయక్,నాగేశ్వరరావు,భిక్షపతి, రామారావు,పాషా,రాజు, మచ్చ వెంకన్న, నాగరాజు,యూత్ నాయకులు సునీల్, నరేష్,మహేష్, శివ,జై పాల్,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ కు కంచనపల్లి ఎంపీటీసీ గుడ్ బై

- కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 14:** రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయవంతంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన బీఆర్ఎస్ కు చెందిన మండలంలోని కంచనపల్లి ఎం పీటీసీ కేమిడి రమ్యరాజుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జీ సింగపురం ఇందిర సమక్షంలో గురువారం కాంగ్రెస్ లో చేరగా, వారికి ఆమె కాంగ్రెస్ కండ వాలు కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు కంచనపల్లి గ్రామంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సింగపురం ఇందిర బీరప్ప కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. అట్టి నిధులతో చేపట్టిన స్లాబ్ నిర్మాణ పనులను సింగపురం ఇందిర కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు, రానున్న ఐదేళ్లలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,కాంగ్రెస్ జిల్లా నాయకుడు గాద రమేష్, నాయకులు రంగోజు ఈశ్వరయ్య, లోనే రవీందర్,పురుషోత్తం, నీలం యువరాజ్, గొల్లూరి పృధ్వి, సోమాజి, జీడి కంటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# 400 బిలియన్ యూనిట్ల ఉత్పత్తిని దాటి సరికొత్త రికార్డు సృష్టించిన ఎన్టిపిసి

**- గత వార్షిక ఉత్పత్తిని 17 రోజుల ముందే సాధించి కొత్త మైలురాయి వైపు అడుగులు**




**జ్యోతి నగర్ మార్చ్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్::** భారతదేశంలోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్టిపిసి లిమిటెడ్ ఈనెల 13న 400 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి మార్కును అధిగమించింది. 2022-23 వార్షిక సంవత్సరంలో 399.3 బిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేయగా ప్రస్తుతం 17 రోజుల ముందే ఈ ఉత్పత్తిని దాటింది. ప్రధానంగా ఈ ఏడాది థర్మల్ పవర్ స్టేషన్లో 77. 6 పిఎల్ఎఫ్తో ఉత్పత్తిలో ముందంజలో ఉన్నాయి.

సంవత్సరం ప్రారంభంలో, కంపెనీ 1 సెప్టెంబర్ 2023న అత్యధికంగా ఒకే రోజు 1428 విలియం యూనిట్లు ఉత్పత్తిని నమోదు చేసింది. ఎన్టిపిసి ఇంజనీర్లు, ఆపరేషన్ %డ% నిర్వహణ పద్ధతులు మరియు సిస్టమ్ల నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. దేశానికి నమ్మకమైన సరసమైన విద్యుత్ను అందించాలనే నిబద్ధతను తెలియజేస్తుంది. ఎన్టిపిసి మొత్తం75.4 వేల మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉండగా, 5 వేల మెగావాట్ల రెన్యూవబుల్స్తో సహా 18 వేల సామర్థ్యం కలిగిన కొత్త పవర్ స్టేషన్ల నిర్మాణంలో ఉంది. 2032 నాటికి 60 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి కంపెనీ కట్టుబడి ఉంది.

విద్యుదుత్పత్తితో పాటు, ఎన్టిపిసి ఇ-మొబిలిటీ, వేస్ట్-టు-ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ సొల్యూషన్స్తో సహా పలు కొత్త వ్యాపార రంగాలలోకి ప్రవేశించింది మరియు కేంద్ర పాలిత ప్రాంతాల విద్యుత్ పంపిణీకి బిడ్డింగ్లో పాల్గొంది.

భారతదేశం యొక్క అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ యుటిలిటీ, ఇది దేశ విద్యుత్ అవసరాలలో 1/4 వంతును అందిస్తుంది. థర్మల్, హైడ్రో, సోలార్ మరియు విండ్ పవర్ ప్లాంట్ల యొక్క విభిన్న పోర్ట్ఫోలియోతో, ఎన్టిపిసి నమ్మకమైన, సరసమైన మరియు స్థిరమైన విద్యుత్తును దేశానికి అందించడానికి అంకితం చేయబడింది. ఏడాది ఏడాది విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న క్రమంలో ఎన్టిపిసి సరికొత్త రికార్డులు సృష్టిస్తూ విద్యుత్ ఉత్పత్తి చేయడం గర్వకారణంగా భావిస్తున్నారు. ఎన్ టి పి సి ఈసారి నాలుగు వందల బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించడం గర్వంగా ఉందని రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అన్నారు.

# భూగర్భగనులలో పైకప్పు ప్రమాదాలను ముందస్తుగా గుర్తించే ఆధునిక సాంకేతికత





**- సింగరేణి ఛైర్మెన్ అండ్ ఎండి ఎన్.బలరామ్.**
**- ఉన్నతాధికారులకు వివరించిన ఆస్ట్రేలియా బృందం.**
**- ప్రయోగాత్మకంగా ఒక గనిలో ఏర్పాటుకు పరిశీలన**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి, మార్చి 14,అక్షరం న్యూస్:** భూగర్భ గనులను నూరు శాతం ప్రమాదరహిత గనులుగా రూపొందించడం కోసం సింగరేణి యాజమాన్యం అంతర్జాతీయస్థాయిలో అందుబాటు లో ఉన్న ఆధునిక సాంకేతికతను పరిశీలిస్తోందని, మేలైన సాంకేతికతను వినియోగించడానికి సింగరేణి సిద్ధంగా ఉందని సంస్థ చైర్మెన్ అండ్ ఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు.భూగర్భ గనులలో పైకప్పు కూలి జరిగే ప్రమాదాలను నివారించడం కోసం ఆస్ట్రేలియా దేశానికి చెందిన నోమ్ అనే సంస్థ కొత్తగా రూపొందించిన ఆధునిక పరికరాల పనితీరును గురువారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్ లో పరిశీలించిన తరువాత పై ఆయన ఉన్నత స్థాయి అధికారులతో చర్చించారు . భూగర్భగనులలో రక్షణ చర్యలు ఎన్నో తీసుకున్నప్పటికీ అకస్మాత్తుగా పైకప్పుకూలి కార్మికులు మృతిచెందిన సంఘటనలు గతంలో అనేకంజరిగాయి కాగా ఆస్ట్రేలియాకి చెందిన ప్రముఖ పరిశోధన సంస్థ నోమ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పై కప్పు ప్రమాదాలు జరగకముందే ముందస్తు హెచ్చరికలు జారీ చేసే ఒక యంత్ర విభాగాన్ని రూపొందించారు. దీనివలన పైకప్పు ప్రమాదం జరగకముందే గనిలోని కార్మికులను అధికారులు హెచ్చరిస్తూ ఫ్లాష్ లైటింగ్ ద్వారా కానీ సైరన్ ద్వారా గాని ఇది అప్రమత్తం చేస్తుంది. దీనివలన ప్రమాదాన్ని నివారించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకొని, ప్రాణ నష్టం జరగకుండా చూసే అవకాశం ఏర్పడుతుంది. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సింగరేణి సంస్థలో కూడా వినియోగించాలని కోరుతూ ఆస్ట్రేలియాకి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాథన్ ఓవెన్, జనరల్ మేనేజర్ కేసన్ ఫిన్ లెన్ సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్ బలరాం, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి ఎస్డిఎం సుభానికి డెమో స్టేషన్ ద్వారా వివరించారు.దీనిపై డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి వెంకటేశ్వర్ రెడ్డి వివరిస్తూ ప్రమాదాల నివారణకు ఇప్పటికే సింగరేణి సంస్థ అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందని, భూగర్భంలో పైకప్పు కిందికి జారడం పైన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే ఈ కొత్త సాంకేతికత వల్ల ప్రమాదాలను నూరు శాతం అరికట్టే అవకాశం ఉందన్నారు. జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి ) ఎస్. డి.ఎం సుభాని మాట్లాడుతూఆస్ట్రేలియా బృందం వారు ఇచ్చిన డెమోనిస్ట్రేషన్ ను పరిశీలించామని, దీనిపై ఉన్నత స్థాయిలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




**- జడ్పిటిసి పాయం రమణ.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/మార్చి 14/ అక్షరం న్యూస్:** పౌష్టికాహారంతోనే గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జెడ్పిటిసి పాయం రమణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన 'పోషణ పక్షం'కార్య క్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పౌష్టికాహార లోపాలపై ప్రజలకు అవ గాహన కల్పించవలసిన బాధ్యత అంగన్ వాడి టీచర్ ల పై ఉందని అన్నారు.అంగన్ వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు,బాలింతలు చిన్నారులకు, పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.ప్రీ స్కూల్ కు క్రమం తప్పకుండా హాజరైన చిన్నా రులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా స్థానికంగా లభ్యమయ్యే పోషక విలువలు కలిగిన ఆహార ధాన్యాలతో వంటలు తయారుచేసి ప్రదర్శించారు.ఉపతహాశీల్దార్ మహేందర్,ఎంపీటీసీ సీతాదేవి,ఏసీడీపీఓ ముత్తమ్మ,ఐసిడిఎస్ పర్యవేక్షకురాళ్లు చంద్రకళ, పుష్పావతి,రమాదేవి,పోషణ అభియాన్ కోఆర్డి నేటర్ విజయేందర్,అంగన్ వాడి ఉపాధ్యాయు రాళ్ళు పాల్గొన్నారు.

# 2 వ డివిజన్ పీకే రామయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ పర్యటించిన ఎన్టిపిసి హెచ్ఆర్ ఏజీఎం



**జ్యోతి నగర్ మార్చి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ పీకే రామయ్య కాలనీ,ఇందిరమ్మ కాలనీ,లో గురువారం ఎన్టిపిసి హెచ్ఆర్ ఈజీఎం విజయ్ కుమార్ సిద్దర్ పర్యటించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ విజ్ఞప్తి మేరకు మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి హెచ్ఆర్ ఏజియం కాలనీలను పర్యటించారు. కాలనీ లోని రోడ్లు డ్రైనేజీ మరియు, పికె రామయ్య కాలనీలోని. నిరుపయోగంగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్, శిథిల వ్యవస్థలో ఉన్న పార్క్ ను నూతనంగా ఏర్పాటు చేయాలని పికె రామయ్య కాలని బస్టాప్ వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని. పీకే రామయ్య కాలనీలో లోని ప్రైమరీ స్కూల్లో పిల్లలకు టాయిలెట్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే స్కూల్లో టాయిలెట్స్ నిర్మించాలని హెచ్ఆర్ ఏజీఎం గారికి తెలియజేయడం జరిగిందని మడిపెల్లి మల్లేష్ అన్నారు డివిజన్ లో ఉన్న సమస్యలు మల్లేష్ దగ్గర ఉండి హెచ్ఆర్ ఏజీఎం గారికి చూపించి మరియు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు.

రెండవ డివిజన్లో ఉన్న సమస్యలపై విన్నవించిన తర్వాత ఎన్టిపిసి హెచ్ఆర్ ఏజీఎం సానుకూలంగా స్పందించారని తొందరలోనే ఇందిరమ్మ కాలనీ, పికె రామయ్య కాలనీ, భీముని పట్నం లో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు మల్లేష్ తెలిపారు

ఈ సందర్భంగా మడిపెల్లి మల్లేష్ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు మా రెండో డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎన్టిపిసి హెచ్ఆర్ ఏజీఎం మా కాలనీ పర్యటించి మా సమస్యలు విని సానుకూలంగా స్పందించినందుకు వారికి మా వార్డు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుస్తున్నట్లు మడిపెల్లి మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఎండి అషిఫ్ పాషా, నాయకులు,కళ్యాణ్, పెనుగొండ తిరుపతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన షాపింగ్ షాపింగ్ కప్లెక్స్‌కు శంకుస్థాపన

**- సకల సదుపాయాలతో షాపింగ్ నిర్మాణాలు చేపట్టాలి**
**- ప్రతి వ్యాపారికి న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుంది**
**- త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అందించాలి ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ మార్చి.14/ అక్షరం న్యూస్ :** సకల సదుపాయాలతో వ్యాపారాయోగ్య%శీ%గా షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణాలు చేపట్టాలని కొత్తగూడెం శాసనససభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.184.00లక్షల వ్యయంతో నిర్మించనున్న 21 షాపుల నిర్మాణానికి గురువారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాత్కాలిక షెడ్డుల్లో వ్యాపారాలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో పక్కా నిర్మాణాలకు రూ.184.00లక్షలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నామని, త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అప్పగించేవిధంగా అధికారులు చొరవతీసుకోవాలని కోరారు. ఇక్కడ సుదీర్ఘకాలంగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుందని, ఈ విషయంలో వ్యాపారులు అపోహపడొద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తూన్నానని, అనతికాలంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరాస్వామి, గెడ్డాడు నగేష్, ఎంపీటీసీ నునావత గోవింద్, స్థానికులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, పెద్దబాబు, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, హేమంత్, తాటి బాలకృష్ణ, తేజావత్ బద్రు,హమాలీ కార్మికులు వ్యాపారులు పాల్గొన్నారు.



# డాక్టర్ కాపా మురళి కృష్ణ సహకారంతో లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలకు బల్లలు వితరణ..





**ఖమ్మం/ వైరా మార్చి 14 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ అధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలకు వివిధ రకాల మౌలిక వసతులు కల్పించడంలో లయన్స్ క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, గతంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల లకు డిజిటల్ తరగతుల్లో భాగంగా టీవీ లు అందజేశామని విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా సామాగ్రిని ఇచ్చామని తల్లితండ్రులు కూడా పాఠశాలల యొక్క అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నీటి సంఘం మాజీ అధ్యక్షులు దొడ్డ పుల్లయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి 20 వేల రూపాయలు నిధులు అందించానని, మిగతా 20,000 లయన్స్ క్లబ్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ సహకారంతో గురువారం లక్ష్మీపురం పాఠశాలలో బల్లలు అందించడం జరిగిందని తెలిపారు. ఈరోజు బల్లలు పంపిణీ కార్యక్రమంలో తాను భాగస్వామినయ్యానని భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలియచేశారు మండలంలోని స్నానాల లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల యందు డాక్టర్ కాపా మురళీకృష్ణ మరియు గ్రామస్తులు దొడ్డ పుల్లయ్య తల్లి సుశీల గారి జ్ఞాపకార్థం 40 వేల రూపాయలు విలువ కలిగిన ,విద్యార్థులు కూర్చునేందుకు, రాసుకునేందుకు ఉపయోగపడే ప్రత్యేకంగా తయారు చేయించిన బల్లలను పాఠశాలకు వితరణ చేసిన సందర్భంగా పాల్గొని మట్లాడారు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెలిశెట్టి.నరసింహారావు క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్ అమ్మిక రామారావు, ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ, ఎస్.ఎం.సి మాజీ చైర్మన్ బొల్లం శ్రీనివాసరావు, నూతి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి భారతి ,మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు వై బుచ్చి రామారావు వజినేపల్లి చక్రవర్తి నాళ్ళ నాగేశ్వరరావు, కట్ల సురేష్ మరికంటి రాంగోపాల్, వెంకటాచారి సూరపనేని నాగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అద్వర్యంలో కారల్ మార్క్స్ వర్ధంతి

**- జోహార్లు అర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నర్సింహ .**

**నాగర్ కర్నూల్ మార్చి 14(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ లక్ష్మణాచారి భవన్లో ఘనంగా కారల్ మార్క్స్ 141వ వర్ధంతి సిపిఐ అద్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నర్సింహ మాట్లాడుతూ కారల్ మార్క్స్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో అనేక తత్వవేత్తలు రాసినటువంటి ఆర్థిక గ్రంథాలను అధ్యయనం చేసి ' దాస్ క్యాపిటల్ ‘’ అనే అటువంటి గ్రంధాన్ని రచించి దాని ద్వారా మిగులు సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని

ప్రపంచంలో ఆర్థిక సిద్ధాంతాన్ని ముందు తరానికి చాలా విలువైన దాస్ క్యాపిటల్ సిద్ధాంతాన్ని రచించి మనకు పెట్టుబడిదారీ వ్యవస్థను రూపుమాపేందుకు కంకణం కట్టుకొని ఎన్నో త్యాగాలు చేసిన

కారల్ మార్క్స్ సిద్ధాంతాలను ఇప్పటికీ ఎప్పటికీ అజరామరం ఆయన ఆశయ సాధన కంకణ భద్దులై ముందుకు నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని మార్క్సిజం- లెనిన్ నిజం,వర్ధిల్లాలి అనే నినాదంతో యువత ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనందు జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, సిపిఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపీచారి, సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, కొౖట్ర శేఖర్, నాయకులు చిన్నపాక శ్రీనివాసులు,బాల పేరు తదితరులు పాల్గొన్నారు,




# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**
**- పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.14/ అక్షరం న్యూస్:** అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశానికి గాంధీ కుటుంబమే శ్రీరామరక్ష అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై అవిశ్రాంతంగా ప్రచారం చేయాలన్నారు. వర్గ విభేదాలకు తావివ్వకుండా రాహుల్ గాంధీని ప్రధాని ని చేసే భాధ్యత కార్యకర్తలదే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో సఫలీకృతం అవుతున్నదన్నారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, భట్టు మురళి, భూక్యా గిరిప్రసాద్, హెచ్. మధు, చాంద్ పాషా, మెంటం రాము, భూక్యా రాములు, కీసర రామ్మూర్తి, డిష్ నాగేశ్వరరావు, ముత్యాల మంగయ్య, స్వాతి రెడ్డి, శ్రీలతా రెడ్డి, పులి సత్యనారాయణ, భట్టు ప్రవీణ్, గండు భరత్, రవూఫ్, అరిగే గోపికృష్ణ, బాలు నాయక్, జల్లారపు నాగేశ్వరరావు, రాంబాబు, తెల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -14 అక్షరం న్యూస్:** జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చి 14 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించడం లో విధులు నిర్వర్తించిన అధికారులందరిని ఆమె అభినందించారు. మొత్తం 24 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రతి పరీక్షా సెంటర్లో పోలీసు బందోబస్తు కల్పించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించినట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గం కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మార్చి 14 అక్షరం న్యూస్ :** ఖానాపూర్ మండలం అశోకనగర్ గ్రామా పెనుక వెంకన్న స్వరూప దంపతుల కుమారు ని వివాహానికి హాజరై నూతన వధూవరులు చిరంజీవి పవన్ చి"ల"సౌ కావ్య లను ఆశీర్వదించిన తక్కల్లపల్లి రవీందర్ రావు

ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీను వాస్ గౌడ్ ఖానాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి ఎస్ సి సెల్ మండల్ అధ్యక్షులు జాడి అచ్చుత్ పొనుగోటి ప్రవీణ్ యూత్ అధ్యక్షులు కుస మునిందర్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ మార్చి 14 అక్షరం న్యూస్:** నర్సంపేట పట్టణంలో 14 మార్చి 2024 గురువారం రోజున జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాల యందు ప్రధాన ఉపాధ్యాయులు పోదెం కాంతారావు అనుమతితో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 63 మంది విద్యార్థినీ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు 85 మంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి తాము నేర్చుకున్న విద్యాభ్యాసాలు గురువుల ఆదర అభిమానాలు విద్య నైపుణ్యాలు తోటి విద్యార్థులతో సంభాషించగా చక్కటి పాటలు నుత్యాలతో పాఠశాల ఆటలు పాటలు విద్య తిరిగిరాని మరువలేని జ్ఞాపకాలుగా తల్లిదండ్రుల తో కంటే ఎక్కువ సమయాన్ని గురువుల మధ్య మా ఈ బాల్యజీవితాన్ని గడిపామని కన్నీటితో ఆనందభాష్పాలు విరజల్లుతూ గురువుల ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బి.రాజేష్, ఎస్. వాణి, కే.శౌర్య అసంతీన, పి. నరేందర్, బి. సురేష్ కుమార్, ఎన్. రవీందర్ రెడ్డి, పి.రాధిక, ఎల్.భాస్కర్, ఏ. రవి, ఎస్. మల్లయ్య, బి. నిర్మల, ఏ. సుజాత, కే. స్వామి, ఎస్. స్వరూప, ఎన్.విజయలక్ష్మి, కె. పద్మ అన్ని తరగతుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అటెండర్లు వంటశాల బృందం పాల్గొనడం జరిగింది

## ఆరోగ్య మహిళ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

**- ఎదిర వైద్యాధికారిని భవ్యశ్రీ.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/మార్చి 14/ అక్షరం న్యూస్:** మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా క్లినిక్ ను సద్విని యోగం చేసుకోవాలని ఎదిర వైద్యాధికారిని భవ్య శ్రీ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మహిళ క్లినిక్ ను నిర్వ హించారు.వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందు లను అందజేశారు.ఇరవై నలుగురి వద్ద రక్త నమూనాలను సేకరించి ములుగులో గల తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కు వైద్య పరీక్షల నిమిత్తం పంపించామని తెలిపారు.ఈ కార్య క్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,మహిళలు పాల్గొన్నారు.

## మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి

**- మానవ శ్రమకు విలువను చేకూర్చిన మహానీయుడు కార్ల్ మార్క్స్**
**- అన్యాయం, అవినతి, దోపిడి నిర్మూళన మార్క్సిజంతోనే సాధ్యం సిపిఐ జిల్లా నేత సలిగంటి శ్రీనివాస్**
**- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్స్ 141వ వర్ధంతి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.14/ అక్షరం న్యూస్ :** మానవుని శ్రమకు విలువను చేకూర్చిన మహానీయుడు కార్ల్ మార్క్స్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, దళితహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. మార్క్స్ 141వ వర్ధంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో గురువారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు నడుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కె. రత్నకుమారి, నాయకులూ కొచ్చెర్ల జోసెఫ్, రాధారపు లింగేశ్, కె. సోమయ్య, కరం రమేష్, మసూద్ పాల్గొన్నారు.

